సూర్య
18వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
బుధవారం 26 ఫిబ్రవరి 2025 : పేజీలు 8


## కోనలకు వెళ్లే వారికి అనుమతులు లేవు: డీఎఫ్ఓ జగన్నాథ్ సింగ్



**రైల్వే కోడూరు రూరల్, మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలో ఉర్లగడ్డ పోడు గ్రామానికి చెందిన ఏనుగుల దాడిలో ముగ్గురు మృతి చెందిన విషయం రాజంపేట డిఎఫ్ ఓ జగన్నాథ సింగ్, రైల్వే కోడూరు సబ్ డి ఎఫ్ ఓ సుబ్బరాజులు అటవీశాఖ అతిథి గృహంలో ప్రత్యేక విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అటవీ ప్రాంతాలలో భక్తులు ఏ రూటును వెళ్లకుండా కట్టుదిట్టంగా చర్యలు చేపట్టామని కొంతమంది అర్ధరాత్రి సమయంలో అటవీ ప్రాంతం లోకి వెళ్లడం చట్టరీత్యా నేరమని, అయితే పూర్తిగా అటవీశాఖ అనుమతులు లేవని ,ఏనుగుల ద్వారా మృతి చెందడం బాధాకరమైన విషయమని జగన్నాథ్ సింగ్ అన్నారు. ముందుగానే వేసవికాలం కాబట్టి అటవీ ప్రాంతంలో నీరు దొరకక అడవిలో ఏనుగులు సంచరిస్తున్న సందర్భంలో కొంతమంది కొత్త గడ్డి కోసం అడవికి నిప్పు పెట్టిన సందర్భంలో ఏనుగులు ఒక్కసారిగా శెట్టిగుంట బాలుపల్లి, దేశెట్టిపల్లి, విపిఆర్ కండ్రిక ఉర్లగడ్డ పోడు బాలిరెడ్డిపల్లి తదితర ప్రాంతాలలో సంచరిస్తుంటాయని ఆయన తెలిపారు. అదేవిధంగా చనిపోయిన ముగ్గురు వ్యక్తులకు ప్రభుత్వం నుండి పది లక్షల రూపాయలు నష్టపరిహారం, క్షత గాత్రులకు రెండు లక్షలు వైద్య సౌకర్యాలతో పాటు నగదును కూడా అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి పిఏ శ్యాంసుందర్ తోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి అడవిలో ఘీంకరించిన ఏనుగులు

## -ముగ్గురు మృతి - ఇద్దరికి తీవ్రగాయాలు



**రైల్వేకోడూరు రూరల్, మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలోని ఉర్లగడ్డ పోడు అటవీ సమీప ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున గుండాల కోన అటవీ సమీప ప్రాంతంలో కొంతమంది ఉర్లగడ్డ పోడు గ్రామం, కన్నెగుంట ఎస్టీకాలనీకు చెందిన వంకాయల దినేష్ (34) తిరుపతి చంగల్ నాయుడు, (35) తుపాకులు మణిమ్మ (40) పలిగెల రాజశేఖర్, అమ్ములు తోపాటు పలువురు అటవీ సమీప ప్రాంతానికి వెళ్ళినట్లు బాధితులు తెలిపారు. అయితే అటవీ ప్రాంతంలో ముందుగానే ఉన్న ఏనుగుల మంద ఒక్కసారిగా మనషుల శబ్దాలనువిని తన పిల్లలకు కోసం ఏమన్నా, వచ్చుంటారేమోనని భయంతో ఒక్కసారిగా అర్ధరాత్రి సమయంలో విచక్షణ రహితంగా మనషులపై దాడి చేయడం ప్రారంభించడంతో, అయితే అర్ధరాత్రి కావడంతో బాధితులు ఎటువెళ్లాలో అర్ధంకాక పరిస్థితిలో ఏనుగుల దాడులు వంకాయల దినేష్, తిరుపతి చెంగల్ నాయుడు, తుపాకులు మణిమ్మ అక్కడికక్కడే మృతి చెందగా రాజశేఖర్ అమ్ములు తీవ్రంగా గాయపడినట్లు సంబంధిత పోలీసు అధికారులు సమాచారం తెలుసు కొని హుటా హుటిన సంఘటన స్థలానికి రూరల్ సీఐ వెంకటేశ్వర్లు, అటవీ శాఖ అధికారి పిఏ శ్యాంసుందర్, ఓబులవారిపల్లి ఎస్సై మహేష్ నాయుడులు చేరుకొని మృతిచెందిన వారిని రైల్వేకోడూరు ప్రభుత్వ ఆసుపత్రి లోని శవపరీక్షగదికి తరలించగా గాయపడిన ఇరువురిని తిరుపతి అమర్ హాస్పిటల్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.అయితే కోడూరు ప్రభుత్వాసుపత్రికి మృతదే హాలను తరలించగా ఒక్కసారిగా ఉర్లగడ్డ పోడు గ్రామాని కి చెందిన మృతి వారి చెందిన బంధువులు ప్రభుత్వా సుపత్రిలో ఆర్తనాదాలు మిన్నంటాయి. రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మమ్మ టిడిపి యువనాయకులు పంతగాని నరసింహప్రసాద్, జనసేన నాయకులు మిగతా 2లో

## లింగాల మండలంలో పైపులైన్ పరిశీలించిన ఆర్డీఓ



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని పార్నపల్లి చిత్రావతి డ్యామ్ వద్ద నుండి పులివెందులకు తాగునీటి పైప్ లైన్ వేస్తున్నారు. కొంతమంది రైతులు వారి పొలాలలో పైప్ లైన్ వద్దని అబ్జెక్షన్ చేయగా పులివెందుల ఆర్డీవో చెన్నయ్య వచ్చి అక్కడ ఉన్న రైతులతో చర్చించి మీకు నష్టపరిహారం చెల్లిస్తాము ప్రజలకు తాగునీటి సమస్య కదా మీరు అబ్జెక్షన్ చేస్తే ఎలా అని రైతులతో చర్చించి ఆపైప్ లైన్ యధాతిధిగా వేసేందుకు రైతుల అంగీకరించారు. అనంతరం బోనాల గ్రామంలో రీ సర్వే జరుగుతుండగా ఆ రీసర్వేని ఆర్డీవో చెన్నయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ రెడ్డి, డివిజనల్ సర్వేర్ హేమలత, మండల సర్వే ప్రభావతి, రైతులు పాల్గొన్నారు.

## రాయచోటిలో వేసవి రాకముందే నీటి కష్టాలు

### -10 రోజులుగా నీటి కోసం ఎదురుచూపులు



**రాయచోటి రూరల్ మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో వేసవి కాలం రాకముందే నీటి కష్టాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కొత్త పేట మొదట వీధి (సచివాలయం వీధి)లో గత 10 పది రోజులుగా మున్సిపాలిటీ నీళ్లు వదలకుండా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందిలకు గురవుతున్నారు. పైప్‌లైన్‌లో గేటువాల్ పగిలిపోవడంతో నీళ్లు వదలకుండా ఉండా మని వాటర్ సెక్షన్ సిబ్బంది తెలుపుతున్నారు. గేట్ వాల్ పగిలిపోయిందని మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు మిగతా 2లో

## ఎంపీ మిథున్ రెడ్డి పరువు తీసిన పీలేరు సర్పంచ్

**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు పంచాయతీ సర్పంచ్ హబీబ్ భాషా రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి పరువు తీశారు. 2021లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పంచాయతీ ఎన్నికలలో భాగంగా పీలేరులో కూడా ఎన్నికలు జరిగాయి. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎస్ఎండి షఫీ, హబీబ్ భాషా సర్పంచ్ పదవికై పోటీపడ్డారు. హబీబ్ భాషా తన పలుకుబడిని ఆర్థిక పుష్టిని ఎంపీ మిథున్ రెడ్డి ముందుకు తీసుకువెళ్లి తానే సర్పంచ్ అభ్యర్థిగాఎంపీ ద్వారా ప్రకటించుకున్నాడు . దీనికి శాసనసభ్యుడు చింతల రామచంద్రారెడ్డి వత్తాసు పలికారు. అయితే ఎన్నికలు నీతిగా నిజాయితీగా జరగలేదు. రాష్ట్రంలో వైసిపి అధికారంలో ఉండటంతో పంచాయతీ ఎన్నికల అధికారి ని హబీబ్ భాషా అడ్డం పెట్టుకుని టిడిపికి చెందిన సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు సభ్యుల దరఖాస్తులను రాత్రికి రాత్రే తారుమారు చేశారు. దీనికి మాజీ సర్పంచ్ హుమయున్, మాజీ ఏఎంసీ చైర్మన్ గిరిధర్ రెడ్డి, సహకరించారు. హబీబ్ భాషా సర్పంచ్‌గాను వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీనికి ఎంపీ మిథున్ రెడ్డి అడ్డదారిలో గెలుపుకు విధివిధానాలను రూపొందించారు. అప్పట్లో పంచాయితీ కార్యదర్శి గా ఉన్న జేఎల్ఆర్ వరప్రసాద్ ను అడ్డం పెట్టుకొని అక్రమ సంపాదనకు పాల్పడ్డారు. కుక్కలను కోతులను పట్టడానికి పట్టేవారికి ఒక్కొక్క కుక్కకు, కోతికి 300 రూపాయలు చొప్పునఇచ్చి 800 రూపాయలుకు బిల్లు పెట్టుకున్నారు.ఇవే కాక విద్యుత్ పరికరాలు, బోర్లలో దింపే మోటర్లు వైర్లు, పైపులు, బ్లీచింగ్, సున్నము, వాహనాలు మరమ్మతుకు, బట్టల పంపిణీలో, సబ్బులు నూనెలు, పంచాయతీ ట్రాక్టర్లకు డీజిల్ పెట్రోల్ పట్టుటకు పెట్రోల్ బంకు వారితో కుమ్మకయ్యాడు. మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పీలేరుకు మిగతా 2లో






# బి.కొత్తకోట నగర పంచాయతీ ఆర్.ఐగా రెడ్డి మస్తాన్



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట నగర పంచాయతీ ఆర్.ఐగా రెడ్డి మస్తాన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ విధులు నిర్వహిస్తున్న భార్గవి పలమనేరుకు బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో పుంగనూరు మునిసిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న రెడ్డి మస్తాన్ బి.కొత్తకోట నగర పంచాయతీగా వచ్చారు.ఈ సందర్భంగా రెడ్డి మస్తాన్ మాట్లాడుతూ బి.కొత్తకోట నగర పంచాయతీ ఆర్.ఐగా బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉందని,కమిషనర్ జీవి పల్లవి,సిబ్బంది సహకారంతో పంచాయతీ అభివృద్ధికి బాటలు వేస్తానన్నారు.ఆర్.ఐగా బాధ్యతలు చేపట్టిన రెడ్డి మస్తానుకు నగర పంచాయతీ, అధికారులు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన శివాలయాలు



కలికిరి మేజర్ న్యూస్ : మహాశివరాత్రి ఉత్సవాలకు కలికిరి మండలం కలికిరిలో గల శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం, గుట్టపాలెం గ్రామం కే బర్నేపల్లి సమీపంలో వున్న పూల కొండ ముస్తాబు అయ్యాయి. మండలంలోని గుట్టపాలెం పంచాయతీ కే బర్నేపల్లి వద్ద,పూలకొండలో వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం మహాశివరాత్రిని పురస్కరించుకొని కొత్త హంగులతో ముస్తాబయిందని ధర్మకర్తలు బాలరెడ్డెప్ప నాయన వారు, బర్నేపల్లి వెంకటస్వామిలు తెలిపారు.బుధవారం ఉదయం అభిషేకాలతో ప్రారంభమై సాయంత్రం సహస్రనామ లక్ష్యాబిల్వార్చన, రాత్రంతా మేళతాళాలు, చెక్కభజనలతో అమ్మవారి కథ కాలక్షేపం భక్తి గీతాలతో రాత్రంతా భక్తి తో జాగారం చేస్తారు. గురువారం ఉదయం 10 గంటలకు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఉదయం 10 గంటల నుండి మూడు గంటల వరకు భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమం లో ఆలయ కార్యకర్తలు కే ఆదినారాయణ, ఎస్ కరుణాకర, కుమారయ్య, నరేష్, శివ, బాలు పాల్గొంటారు.

# గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

## -జెడ్పి సీఈవో ఓబులమ్మ



సిద్ధవటం మేజర్ న్యూస్: వ ం ం డ ల ం లో ని మాధవరం గ్రామం డ్రింకింగ్ వాటర్ సి పి డబ్ల్యు స్కీంను మంగళవారం జడ్పీ సీఈవో ఓబులమ్మ పరిశీలించి గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈవో ఓబులమ్మ మంగళవారం మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా వేసవిని దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాథమిక దిశగా చర్యలు చేపట్టి పంచాయతీలో ఉన్న నిధులు ఎక్కువ శాతం ప్రజల త్రాగునీటి కోసం వాడాలని మంచినీటి ట్యాంకులు శుభ్రంగా పెట్టాలని త్రాగునీటి పైపులు లీకేజీ లేకుండా చేపట్టాలని సిద్ధవటం పెన్నా నది నుండి వచ్చే మంచినీటి ప్రధాన పైపులు లీకేజ్ లేకుండా తనిఖీలు చేసి వేసవిలో నీటి ఎద్దడి ఎదుర్కోవాలని, శానిటేషన్ పనులు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమకూర్చాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి మెహతాబ్ యాస్మిన్, ఆర్డబ్ల్యూసీ డి ఈ, కిరణ్ కుమార్, ఏఈ, గులురాజు ప్రసాద్ పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు

# ఆర్ అండ్ బి బంగ్లాను పునర్ నిర్మించాలని వినతి పత్రం

నందలూరు మేజర్ న్యూస్: నందలూరు మండలంలో ఆర్ అండ్ బి బంగ్లా బ్రిటిష్ కాలం లో నిర్మించబడిన బంగ్లా నేడు శిథిలావస్థికి చేరింది. ఆ చుట్టుపక్కల ఆసాంఘిక కార్యకలాపాలు జరుగుచున్నవి ప్రజలకి, అధికారులకి ఉపయోగపడే వసతి గృహం భవనము అన్యాక్రాంతం కాకుండా నూతన భవన నిర్మాణానం మరియు ప్రహరీ గోడను నిర్మించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు పోతురాజు మస్తానయ్య, రాష్ట్ర బీసీ నాయకులు హిమగిరినాథ్ మండల బిజెపి నాయకుడు జయ కుమార్ రెడ్డి రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి మంగళవారం ఆయన కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ బంగ్లా నిర్మాణానికి అనుమతించ వలసినదిగా కోరారు. ఈ విషయాన్ని అనేక దపాలుగా నాగోతు రమేష్ నాయుడు గారి ద్వారా మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగినది. మంత్రి సానుకూలంగా స్పందించారు డిపార్ట్మెంట్ తరపున నిర్మాణానికి ఎస్టిమేషన్ కోరడం జరిగింది. కావున దయవుంచి ఈ యొక్క నూతన భవనానికి సంబంధించిన వివరాలను మీరు అనుమతించాల్సిందిగా కోరామని వారు తెలిపారు.



# పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి

## -రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



సంబేపల్లి: మేజర్ న్యూస్: పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుల డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సంబేపల్లి మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 60వ వార్షికోత్సవం మరియు 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ఈ ఏడాది సంబేపల్లి మండలంలో చదివే పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించి సంబేపల్లి మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. త్వరలో పదవ తరగతి పరీక్షలు జరుగునున్న సందర్భంగా విద్యార్థులు ఇప్పటినుంచే బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశంలో విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్కూల్ గేటు, ఆర్చినిర్మాణం చేపట్టాలని డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి గారిని ఉపాధ్యాయులు కోరగా వెంటనే ఆయన స్పందించి తన సొంత నిధులు ఖర్చు చేసి ఆర్చి నిర్మాణం, గేటు ఏర్పాటు చేస్తానని వారికి హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఎస్సే కాంపిటీషన్లో విజేతలకు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు.

# ఎంపీ మిధున్ రెడ్డి పరువు తీసిన పీలేరు సర్పంచ్

(మొదటి పేజీ తరువాయి)వచ్చినప్పుడల్లా అతని వాహనానికి పంచాయతీ లెక్కలో పెట్రోలు పట్టించేవారు. పంచాయతీ కార్యాల యావరణంలో గత ఐదు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న శిధిలావస్తుక వెళ్లిపోయిన వస్తువులను వాహనాలను ట్రాక్టర్లో గుజిరికి అమ్మారు. భవనాలు నిర్మాణం చేసుకునేవారు బ్లూ ప్రింట్ తో ప్లాన్ అప్రువల్ కోసం కార్యాలయానికివస్తే హబీబ్ భాష, జేఎల్ఆర్ వం ప్రసాద్, బిల్ కలెక్టర్ కరుణాకర్ ఏకమై వేలకు వేలు అక్రమ వసూలు చేశారు. ఇతని మూడు సంవత్సరాల పాలనలో లక్షల రూపాయలు బిల్లులు పెట్టుకోవడానికి వర ప్రసాద్ కరుణాకర్ సహకరించారు. పీలేరు పంచాయతీ ఆఫీసులో బిల్ కలెక్టర్గా పని చేస్తున్న కరుణాకర్ అన్నింటికీ తానై పంచాయితీలో చక్రం తిప్పాడు. ఒకరి పేరుతో ఉన్న ఇంటి పన్నును హక్కుదారుల పేరుతో మార్చుటకు పదివేల నుండి 20వేల రూపాయల వరకు వసూలు చేశాడు. ఈ అక్రమ సంపాదనతో దొడ్డిపల్లి పంచాయితీ జేవి నగర్లో కోటి రూపాయలు విలువచేసే ఇంటిని కొన్నాడు. మరియు 60 లక్షలు పెట్టి బిఎండబ్ల్యూ కారును కొన్నాడు. చిరు ఉద్యోగైన ఇతనికి ఇంత సంపాదన ఎలా వచ్చింది అనే విషయాన్ని అధికారులు విచారించాలి. పంచాయితీలో జరుగుతున్న అక్రమాలను పూర్తిస్థాయిలో తెలుసుకున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రస్తుత శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఏడు మంది ఆడిటర్లు 20 రోజులు పంచాయితీ రికార్డులను తనిఖీ చేసి సుమారు కోటి యాభై లక్షలకు పైగా నిధులు దుర్వినియోగం అయినట్లు నిర్ధారించి నివేదికను కలెక్టర్ కు పంపారు. కలెక్టర్ ఆపై అధికారులు నివేదికను పరిశీలించి సర్పంచ్ హబీబ్ భాష చెక్ డ్రాయింగ్ పవర్ ను రద్దు చేశారు. దీనిని సవాలు చేస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి జిల్లా పంచాయతీ డివిజన్ల అధికారి, పీలేరు కార్యదర్శులపై రిప్ పిటిషన్ వేశారు. పిటీషన్ నెంబర్ 21474/2024 ఉన్నది. దీనికి తోడు పై అధికారులు జేఎల్ఆర్ వరప్రసాద్, రెడ్డి ప్రసాద్ రెడ్డిని, గఫూర్ సాహెబ్ ను సస్పెండ్ చేశారు. రికార్డులను పరిశీలించిన హైకోర్టు పంచాయితీ నిధులు దుర్వినియోగం వాస్తవమేనని అతని పిటిషన్ కొట్టివేశారు. 20 రోజులకు మునుపు టిడిపి నాయకులు సర్పంచ్ హబీబ్ బాషా అవినీతి పై ధ్వజమెత్తారు. మూడు రోజులకు మునుపు టిడిపి, సిపిఐ, జనసేన బిజెపి నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హబీబ్ భాష పై, బిల్ కలెక్టర్ కరుణాపై ఆర్ఆర్ చట్టాన్ని అమలు చేయాలని సర్పంచ్ పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# రాయచోటిలో వేసవి రాకముందే నీటి కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)చేశామని వాటర్ సెక్షన్ సిబ్బంది చెబుతున్నారు. గేట్ వాల్ పగిలి అయిందని 10 రోజులు పాటు నీరు ఆ విధులకు రావు అని కావున ప్రజలు జాగ్రత్తగా నీటిని వాడుకోవాలి అని ముందస్తు జాగ్రత్తలు కూడా మున్సిపల్ అధికారులు తెలియ జేయకపోవడం శోచనీయం. రేపు బుధవారం శివరాత్రి పండగ వస్తున్న సందర్భంగా స్నానానికి, బట్టలు, గృహాలను శు భ్రపరచుకోవడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇక్కడ ప్రజలు మున్సిపల్ కార్యాలయానికి ఫిర్యాదు చేసినా కూడా అధికారులు స్పందించలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరి నెలలోనే నీటి కోసం ఎన్ని కష్టాలు ఉంటే రాబోయే మార్చి, ఏప్రిల్, మే నెలలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రజల ఆందోళన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు మాత్రం నీటి పన్ను, ఇంటి పన్ను, కులాయి పన్ను మాత్రం క్రమం తప్పకుండా రాబడుతున్నారు. ఇప్పటికైనా సంబంధం అధికారులు స్పందించి పైపులైన్ వెంటనే మరమ్మతులు చేపట్టి నీటిని వెంటనే సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అర్ధరాత్రి అడవిలో ఘీంకరించిన ఏనుగులు





(మొదటి పేజీ తరువాయి)తాతంశెట్టి నాగేంద్ర, మణి, సర్పంచ్ సంయుక్త, జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ లు బాధితులను పరామర్శించి ఆవేదనను వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ అటవీ ప్రాంతంలో అర్ధరాత్రి సమయంలో వీరు ఎందుకు వెళ్లారో ఒకవేళ మహాశివరాత్రి అయితే మరుసటి రోజు పగటి పోతే వెళ్లాల్సి ఉండని కొంతమంది అక్కడికి వచ్చిన ప్రముఖులు మాట్లాడుకోవడం విశేషం.

# ఏనుగుల తొక్కిసలాట ఘటనపై హుటాహుటిన స్పందించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , ముక్కా వరలక్ష్మి



ఓబులవారిపల్లె మేజర్ న్యూస్: ఓబులవారి పల్లి మండలం గుండాలకోన తలకోన భక్తులు పాదయాత్ర చేస్తుండగా తెల్లవారుజామున ఏనుగుల గుంపు పాదయాత్ర చేస్తున్న భక్తుల పైకి రాగా ఈ తొక్కిసలాటలో 3 మంది భక్తులు చనిపోయిన దుర్ఘటన చోటుచేసు కుంది ఇదిస్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న వెంటనే కూడాచైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గం ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి మరియు రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కి విషయాన్ని వివరించి అక్కడి నుండి సంబంధిత డీఎఫ్ఓకి అధికారులకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సూ చించి విజయవాడ నుంచి హుటాహుటిన రైల్వే కోడూరుకు బయలు దేరారు. గాయపడిన భక్తులను హాస్పటల్ వారితో మాట్లాడి వెంటనే చికిత్స అందించాలని కోరారు.ఈ ఘటన గురించి తెలుసుకున్న ముక్కా వరలక్ష్మి సైతం హాస్పిటల్కి చేరుకుని క్షతగాత్రులకు అండగా నిలిచారు, కుటుంబా లకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



# అసెంబ్లీలో ఆకట్టుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రసంగం

– గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందని ధ్వజం – ఆసక్తిగా తిలకించిన సీఎం చంద్రబాబు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం,సీఎం జగన్మోహన్ రెడ్డి అవలంబించిన విధానాలతో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసిందని అసెంబ్లీ సమావేశాల్లో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ధ్వజమెత్తారు. మంగళ వారం జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైకాపా పాలనలో బటన్ నొక్కి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రగతికి ఆటంకం కలిగించారన్నారు.కూటమి ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో పరిస్థితులు చక్కబడు తున్నాయన్నారు.గత ప్రభుత్వ పాలనలో ల్యాండ్, శాండ్ వైన్,మైన్ మాఫియాలపై విమర్శలు గుప్పించారు.అంతేకాకుండాఅనేక స్కూల్స్ మూతపడ్డాయా న్నారు.ఫీజు రియంబర్స్మెంట్ తల్లుల ఖాతాలకు మళ్లించి నాణ్యమైన విద్యను దూరం చేశారని ఆరోపించారు.జగనన్న భూ సర్వేలో ప్రజల్లో అబద్రత కల్పించారని పేర్కొన్నారు. డీకేటి భూములు పేదల వద్ద కొనుగోలు చేసి పెద్దఎత్తున సొమ్ము చేయనుకోన్నారని నిప్పులు చెరిగారు. ప్రి హోల్డ్‌లో వున్న భూములను గుర్తించి అధికారాన్ని అడ్డంపెట్టుకోవడంద్వారాభూమాఫియాకుతెర తీశారని విమ ర్శలు గుప్పించారు. ప్రజల సమస్యలు పరిష్కారం చేసే దిశగా పనిచేసిన దాఖలాలు లేవని జగన్ పాలన నియంతలా సాగిందన్నారు.నేడు ఎన్.డి.ఏ కూటమి పాలనలో రాష్ట్ర పునఃనిర్మాణం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్,మంత్రి మండలి సారథ్యంలో ప్రత్యేక కార్యాచరణతో ప్రగతి పథంలోకి తీసుకెళ్లడం జరుగుతోందని వెల్లడిం చారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రసంగాన్ని సీఎం చంద్రబాబు శ్రద్ధగా ఆలకించారు.

# నందలూరు ఎంపీడీవోతో జనసేన నాయకులు భేటి

**నందలూరు మేజర్న్యూస్:** నందలూరు మండలం ఎంపీడీవో కార్యలయంలో రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త అత్తికారి దినేష్ అదేశాల ప్రకారం నందలూరు మండల జనసేన నాయకులు ఎంపీడీవో రాధ కృష్ణ తో మర్యాద పూర్వకంగా భేటి అయ్యారు.ఈ భేటిలో జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సుమారు 20 సంవత్సరాలుగా రొడ్లు లేక అవస్థలు పడ్డా రాష్ట ప్రజలతో పాటు నందలూరు ప్రజలు కూడ పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి అయ్యకా గ్రామలకు మోక్షం వచ్చి రొడ్లు వచ్చాయి . ప్రజలు సంతోషంగా వున్నారు కాని ఏ సి.సి.రోడ్డు దగ్గర కనిసం శిల ఫలకం ఏర్పాటు చెయ్యలేదు ఈ విషయంనుఎంపీడీవోరాధకృష్ణ దృష్టికి తీసుకపోవడం తో ఖచ్చితంగా ప్రతి సి .సి.రోడ్డు దగ్గర శిల ఫలకం ఏర్పాటు చేస్తాను అని తెలియజేశారు.అలాగే ఎంపీడీవో కార్యలయంలో అధికారుల సమక్షంలో జరిగే ప్రతి కార్యక్రమాలకు ఎన్‌డీఎ కూటమిలో అన్ని పార్టీల నాయకులను పక్షపాత దోరణి లేకుండా సమాన ఆహ్వానం ఇవ్వాలని తెలియజేయడం జరిగింది.ఈ భేటి అనంతరం జనసేన



నాయకులుఎంపీడీవోరాధకృష్ణనిసన్మానించి సౌమ్య నాథ స్వామి చిత్ర పటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలోరాజంపేటజనసేననాయకులు కొట్టే శ్రీహరి, హైస్కూల్‌చైర్మన్‌ఉపేంద్ర,నందలూరు జనసేననాయకులుహోటల్‌శివ,మస్తాన్‌రాయల్,జగింటి రత్నం, డాల,ప్రతాప్,పవన్ జన సైనికులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు పట్టణం లో పాత బస్టాండ్ సమీపంలో జిల్లా పరిషత్ మెయిన్ స్కూలు యందు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు పాఠశాల వదిలిన తర్వాత ప్రతి ఒక్కరూ కూడా విధిగా ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో మంచిగా ఉన్నత స్థానానికి చేరుకోవాలని, అప్పుడే మనం సమాజానికి, దేశానికి పేరు తెచ్చే విధంగా మెలగాలని కొనియాడారు , పీలేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థి తన జీవిత లక్ష్యంగా చదివి మంచి భవిష్యత్తు ఉండే విధంగా తమ తల్లిదండ్రులను, సమాజాన్ని మంచి గా ఉండే విధంగా కావాలని తెలియజేశారు, అదేవిధంగా ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు కూడా ప్రసంగించి విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించామని ప్రతి ఒక్కరూ కూడా పదవ తరగతిలో మంచి మార్కులతో పాసు కావాలని అదేవిధంగా జీవితంలో ఉన్నత శిఖరాలను చేరాలని కొనియాడారు.

# క్రైస్తవుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్న సీఎం చంద్రబాబు

– క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషనుకు రూ.486 కోట్లు మంజూరు – గ్లోరీ పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బోనాసి జాన్ బాబు హర్షం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రైస్తవుల పక్షపాతి అని గ్లోరీ పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు టిడిపి క్రిస్టియన్ సెల్ నాయకులు బోనాసి జాన్ బాబు కితాబునిచ్చారు.మంగవారం పట్టణంలో ఎస్.బి.ఐ కాలనీ నందు గల పీటర్ రాక్ మెమోరియల్ చర్చి నందు గ్లోరీ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బోనాసి జాన్ బాబు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా కూటమి ప్రభుత్వం క్రిస్టియన్ల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషనుకు రూ.486 కోట్లు



మంజూరు చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఇందుకుగాను సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ మంత్రి నారా లోకేష్,స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషాకు గ్లోరీ పాస్టర్స్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను, క్రైస్తవులకు ఇచ్చిన హామీలను కూటమి సర్కార్ చిత్తశుద్ధితో అమలు చేస్తోందని కొనియాడారు. పాస్టర్లకు గౌరవ వేతనం,స్మశాన వాటికలకు స్థలాల కేటాయింపు ప్రకటన ఓ వరం లాంటిదన్నారు. నియోజకవర్గంలోని క్రైస్తవులు క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.కూటమి పాలనలో ముమ్మందు క్రిస్టియన్లకు మరింత లబ్ధి చేకూరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ దేవమణి,కమిటీ సభ్యులు పాస్టర్ దివాకర్,పాస్టర్ ఎం.జీవరత్నం, అసోసియేషన్ సెక్రటరీ పాస్టర్ బయ్యారెడ్డి, బ్రదర్ జీవరాజు,బ్రదర్ బాబు,ప్రేమమా పాస్టర్ రేచల్ శోభారాణి,పాస్టర్ నిర్మల,పాస్టర్ అలీసమ్మ,కృపమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పీలేరుకు మొట్టమొదటి మహిళా ఆర్టీసీ డిపో మేనేజర్ బి.నిర్మల



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు ఆర్టీసీ డిపో మేనేజర్‌గా నిర్మల బాధ్యతలు తీసుకున్నారు ఈమె తిరుపతి మంగళం డిపో నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. పీలేరులో పనిచేస్తున్న బండ్ల కుమార్ పదవి విరమణ చేశారు. పీలేరు డిపోను 10 /12/1976లో ప్రారంభించారు. అప్పటినుండి మొన్నటి వరకు 23 మంది మగవారే డిపో మేనేజర్‌గా ఉన్నారు. కాగా నిర్మల 24వ డిఎంగా బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం ఈ డిపోలో 97 బస్సులు ఉన్నాయని 87 సర్వీసులు నడుపుతున్నామని పల్లె ప్రాంతాల , ప్రయాణికులకు, విద్యార్థులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామని మారుమూల గ్రామాలైన కె.వి పల్లి మండలం ఎర్ర వారి పాలెం మండలం లోని వారికి ఎక్కువ బస్సులను పెట్టి నడుపుతున్నామని, ఆమె తెలిపారు. అవసరం మేరకు ప్రయాణికులు రద్దీని బట్టి బస్సులను కేటాయిస్తామని, ప్రయాణికులకు ఇబ్బందులు కలిగినప్పుడు ఈ నెంబరు 9959225679 ఫిర్యాదు చేయవచ్చని ఆమె తెలిపారు. ఆర్టీసీకార్మికులు , ప్రయాణికులు సంస్థ కు రెండు కళ్ళ లాంటి వారిని ఈ సంస్థ దేవాలయం లాంటిదని, ప్రయాణికులు దేవుడు లాంటి వారిని, సంస్థ ఆర్థిక అభివృద్ధికి ఎక్కువగా కృషి చేస్తున్నానని నిర్మల తెలిపారు. ఇది ఇలా ఉండగా పీలేరు పట్టణ నడిబొడ్డులో మాజీ శాసనసభ్యుడు స్వర్గీయ జీవి చంద్రశేఖర్ రెడ్డి మాజీ జెడ్పీ చైర్మన్ మాజీ శాసన సభ్యుడు జీవి శ్రీనాథ్ రెడ్డి చొరవతో జాతీయ రహదారి ప్రక్కలు 15 ఎకరాల 85 సెంట్లు భూమిని 1973లో ఎకరం 30 వేల రూపాయల మేరకు ఆర్టీసీ యాజమాన్యం కొనుగోలు చేసిందని ప్రస్తుతం అంకణం2లక్షల రూపాయలు పలుకుతుందని ఉమ్మడి చిత్తూరు కడప జిల్లాలలో ఉన్న డిపోల లో పీలేరు డిపో విస్తీర్ణం ఎక్కువగా ఉన్నదని నిర్మల తెలిపారు.

# అన్నమయ్య అక్షరవాణి మ్యాగజైన్ విడుదల



**రాయచోటిప్రతినిధి, మేజర్న్యూస్:** అన్నమయ్య జిల్లా డైట్ కళాశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు ప్రయోజనకర మైన అన్నమయ్య అక్షరవాణి అనే ప్రత్యేక మ్యాగజైన్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని కళాశాల బ్లాగును లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ట్రైనీ టీచర్స్ అందరూ ఈ బ్లాగును ఉపయోగించి తమ విద్యా ప్రయాణాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఈ బ్లాగ్‌లో కోర్సుకు కళాశాలకు సంబంధించిన ముఖ్యమైన అన్ని వివరాలు అందుబాటులో ఉంటాయన్నారు. అదనంగా విద్యార్థులు టెట్ మరియు డీఎస్సీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఉద్యోగ అవకాశాలను సాధించాలనే ఉద్దేశంతో కృషి చేయాలని సూచించారు. ఉమ్మడి కడప జిల్లా విద్యాశాఖ అధికారిశంషుద్దీన్ చేతుల మీదుగా అన్నమయ్య అక్షరవాణి మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు.ఈసందర్భంగా శంషుద్దీన్ మాట్లాడుతూ ఈ మ్యాగజైన్ ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు కొత్త విధానాలను ప్రోత్సహించేందుకు ముఖ్యమైన వేదికగా నిలుస్తుందన్నారు. ఈ మ్యాగజైన్ ఉపాధ్యాయుల సృజనాత్మకతను ప్రోత్సహించడమే కాకుండా, విద్యారంగంలో నూతన మార్గదర్శకాలను అందిస్తుంద న్నారు. ఉపాధ్యాయులు తమ అనుభవాలను, పరిశోధనలను పంచుకోవడానికి ఇది ఒక గొప్ప వేదిక అని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ అజయ్ కుమార్ బాబు అన్నారు. ఈ సమాచారాన్ని చదివి, బోధనలో అమలు చేయడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి కీలక పాత్ర పోషించగలరని కళాశాల అధ్యాపక బృందం అభిప్రాయపడిందన్నారు.

# శివ భక్తులపై ఏనుగుల దాడి బాధాకరం

మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**ఓబులవారిపల్లి మేజర్న్యూస్ :** నిన్నటి రోజున రాత్రి ఉర్లగడ్డపోడు గ్రామస్తులు మహాశివరాత్రి సందర్భంగా తలకోనకు పాదయాత్రగా వెళుతుండగా అర్ధరాత్రి సమయంలో, ఓబులవారిపల్లి మండలం వైకోట గుండాలకోన మీదుగా వెళుతుండగా ఏనుగుల భావి సమీపంలో భక్తులపై ఏనుగులు దాడి చేయడంతో ముగ్గురు మృతిచెందగా మరి కొంతమంది గాయపడడం నన్ను తీవ్రంగా కలిచివేసిందని మృతి చెందిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ వెంటనే 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించి గాయపడ్డ వారికి పది లక్షల రూపాయలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని మాజీ శాసనసభ్యులు కోరారు వారి కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అధైర్య పడొద్దన్ని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రైల్వే కోడూరు ఇంచార్జ్ కోరముట్ల శ్రీనివాసులు అన్నారు.

# విద్యార్థులు,యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

– ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి

**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** విద్యార్థులు,యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి సూచించారు.మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మత్తుపదార్థాలు మాదకద్రవ్యాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగ అదిపతి డాక్టర్ టి.అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసలై మంచి భవిష్యత్తుని కోల్పోతున్నారని,అలాగే విద్యార్థులు చెడు వ్యసనాలకి దూరంగా ఉండాలన్నారు.అలాగే విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అరుణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజంలో కీలకపాత్రపోషించాలని,మాదకద్రవ్యాలఅక్రమరవాణాగురించి తెలిసినప్పుడుపోలీసులకుసమాచారంఇవ్వాలనితెలియజేశారు.ఈ కార్యక్రమంలోప్రిన్సిపాల్‌డాక్టర్ కె.సతీష్ బాబు,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏనుగుల దాడిలో మరణించిన వారి కుటుంబాలను ఆదుకుంటాం..



**ఓబులవారిపల్లి,మేజర్ న్యూస్ :** వై. కోట గ్రామంనుంచి మహాశివరాత్రి సందర్భంగా మాహాశివుని సందర్శ నార్థం గుండాలకోనకు పాదయాత్రగా వెళ్లిన భక్తులపై ఏనుగుల మంద దాడిలో ముగ్గురు భక్తులు మరణించడం అత్యంత భాదాకారంఅనిముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. వారి కుటుంబాలను ఆదు కుంటామని హామీ ఇచ్చారు. ఏనుగుల మంద దాడిలో మృతి చెందిన వంకాయల దినేష్, తుపాకుల మణెమ్మ, తిరుపతి చెంగల్ రాయుడు కుటుంబాలను అన్నివిధాల అదు కుంటామని,వారినిముక్కా వరలక్ష్మి పరామర్శిం చారు.గాయపడినభక్తులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు అవసరమైన చర్యలను తక్షణమే తీసుకుంటున్నట్లుముక్కా రూపానందరెడ్డి తెలిపారు. ముక్కారూపానందరెడ్డిట్రస్ట్ ద్వారా ఏనుగుల దాడిలో మరణించినఒక్కొక్కరికిలక్షరూపాయలు, గాయపడిన వారికి ఒక్కొక్కరికి 25 వేల రూపాయల తక్షణ ఆర్థిక సాయంనుప్రకటించారు. అంతే కాకుండ మహాశివ రాత్రిపర్వదినంసందర్భంగాతగిన భద్రతా ఏర్పాటు చేయాలనిఅటవీప్రాంతాల్లో ఉన్న ఆలయాల దర్శన భక్తులకుభద్రతాఏర్పాట్లకుఅదికారులని కొరారు.

- జరిగిన సంఘటన దురదృష్టకరం, అత్యంత భాదాకరం
- రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి
- మరణించిన కుటుంబాలను పరామార్శించిన ముక్కావరలక్ష్మి

# బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్సిటీతో మిట్స్ అవగాహన ఒప్పందం

– కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి హర్షం





**కురబలకోట,మేజర్న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్దగల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)తో యునైటెడ్ స్టేట్ ఆఫ్ అమెరికాలోని బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయని,కళాశాలకు బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్సిటీ (బి.జి.ఎస్.యు) నుండి వచ్చిన ప్రతినిధుల బృందం డాక్టర్ రామ్ వీరపనేని, తాత్కాలిక వైస్ ప్రోవోస్ట్ ఫర్ అకడమిక్ అఫైర్స్, డాక్టర్ వేల్ మొఖ్తార్,డీన్, కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ, ఆర్కిటెక్చర్ అండ్ అప్లైడ్ ఇంజనీరింగ్,మిస్టర్ కాన్ (జాన్) ఎర్డోగ్మస్,ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ అండ్ పార్టనర్‌షిప్స్,ఇంటర్నేషనల్ స్టూడెంట్ రిక్రూటర్ సలహాదారులు పాల్గొన్నారు.పరిశోధన అవకాశా లను మెరుగుపరచడం విద్యార్థులు అధ్యాపకులకు ప్రపంచవ్యాప్త బహిర్గతం అందించడం లక్ష్యంగా ఒక ఆశాజనక విద్యా భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసిందని,విద్యార్థులు వివిధ సంస్థలలో డిగ్రీ కార్యక్రమాలను పూర్తి చేయడానికి మార్గాలు,విద్యా ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఉమ్మడి పరి శోధన ప్రాజెక్టులు,క్రాస్-కల్చరల్ లెర్నింగ్ కోసం విద్యార్థిఅధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలు ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా పాఠ్యాంశ అభివృద్ధి ఈ అవగాహన ఒప్పందం ముఖ్య ఉదేశ్యమని ఆయన అన్నారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం మిట్స్ యొక్క అంతర్జాతీయ ప్రయత్నాలలో ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుం దని,ఇది యునైటెడ్ స్టేట్స్‌లో ఉన్నత విద్యను కోరుకునే మా విద్యార్థులకు కొత్త మార్గాలను తెరు స్తుంది ప్రభావవంతమైన విద్యా పరిశోధన సహ కారాలకు ఒక వేదికను ఏర్పాటు చేస్తుంద న్నారు.బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్సిటీ (బి.జి.ఎస్.యు) ప్రతినిధి బృందం భాగస్వామ్యం గురించి ఉత్సాహాన్ని వ్యక్తం చేసింది.విద్యార్థులు, అధ్యా పకులు పరిశోధకులకు డైనమిక్ సహాయక వాతా వరణాన్ని సృష్టించడంలోను ఈ సహకారం అర్థవంతమైన ప్రపంచ మార్పిడి,వినూత్న పరిశోధన మరియు విద్యా నైపుణ్యానికి మార్గం సుగమం చేయడంలక్ష్యంగా పెట్టుకుందన్నారు.ఈ అవగాహన ఒప్పందంకార్యక్రమంలోప్రిన్సిపాల్డాక్టర్ సి.యువ రాజ్, అడ్వయజర్ ఆర్ అండ్ డి డాక్టర్ తులసీరామ్ నాయుడు,సీనియర్ మేనేజర్ ఇంటర్నేషనల్ యు.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ ప్రతిభకు సైన్స్ ఫెయిర్ విద్యార్థులకు చక్కని వేదిక

– పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఉమాదేవి



**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఒంటిమిట్ట సాయి భారతి ఉన్నత పాఠశాలలో నిర్వాహకులు మంగళవారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒంటిమిట్ట పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఉమాదేవి పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ రామ తులసి వైద్యాధికారిని, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులచే సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ ప్రదర్శన కార్యక్ర మంలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యము ,సాంకేతిక పరిజ్ఞానము, సోలార్ సిస్టం, అగ్నిపర్వత ఉద్భేదనము, బ్లడ్ టెస్ట్, బజర్ గేమ్ డ్రిప్ ఇరిగేషన్, స్మార్ట్ సిటీ, వాటర్ లెవెల్ ఇండికేటర్, వాటర్ అలారం, రెయిన్ అలారం, వంటి విభిన్న ప్రాజెక్టులు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పశుసంవర్తక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణ, విద్య, ఆరోగ్యంతో పాటు సైన్స్‌లో పరిజ్ఞానం ఉండాలని నేటి సమాజంలో సైన్స్ పట్ల అవగాహన అత్యంత ప్రధానమని విద్యా ర్థులందరూ అన్ని తెలుసుకునే విధంగా ముందుకు సాగాలన్నారు. ఈనాటి బాలలే రేపటి పౌరులన్నారు. కావున సైన్స్ రంగాల్లో అభివృద్ధి సాధించాల న్నారు. పాఠశాల నిర్వహకులు విద్యార్థుల యొక్క ప్రతిభను కనిపెట్టి వెలికి తీసి మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.సైన్స్‌లో విద్యార్థులు చూపించిన ప్రతిభ తమని గర్వపడేలా చేసిందన్నారు. విద్యార్థుల నుంచి శాస్త్రీయ ప్రతిభను వెలికి తీసే కార్యక్రమం నిర్వాహకులునిర్వహించడం శుభదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా వసుంధర గోల్డెన్ ఈగల్ ఎగ్జిబిషన్ ప్రారంభం

– ఎగ్జిబిషన్ మేనేజింగ్ పార్టనర్ ఆకుల మల్లికార్జున వెల్లడి






**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం, నీరుగట్టు వారిపల్లె, చౌడేశ్వరి ఆలయం ఎదురుగా ఉన్న మైదానం నందు ఏర్పాటు చేసిన వసుంధర గోల్డెన్ ఈగల్ ఎగ్జిబిషన్ నేడు అనగా బుధవారం సాయంత్రం 6 గంటలకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతులు మీదుగా ఘనంగా ప్రారంభించనున్నటకు ఎగ్జిబిషన్ మేనేజింగ్ పార్టనర్ ఆకుల మల్లికార్జున పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ ప్రారంబోత్సవ కార్యక్రమాని ఎమ్మెల్యేతోపాటు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,టౌన్ బ్యాంకు చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,నాయకులు కలకడ వేణుగోపాల్ హాజరవుతున్నారన్నారు.ఒక నెలరోజుల పాటు ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుండి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ జరుగు తుందన్నారు. పిల్లలు, పెద్దలు ఆహ్లాదకరమైన వాతావరణంలో గడపడానికి ఈ ఎగ్జిబిషన్ చక్కని వేదిక అన్నారు.ముఖ్యంగా రోబోటిక్ పక్షుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలు స్తుం దన్నారు.కావున పట్టణ ప్రజలు మా ఎగ్జిబిషన్ సందర్శించి ఆనందంగా గడపాలని కోరారు.

# ముక్కా రూపానందరెడ్డి ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ఏనుగుల దాడిలో మరణించిన శ్రద్ధాంజలి ఘటించిన ముక్కా వరలక్ష్మి



**రైల్వేకోడూరు,మేజర్న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా మహాశివుని దర్శనంకోసం వై కోట నుంచి గుండాలకోనకు వెళ్లిన భక్తులపై ఏనుగులు దాడిచేసినసందర్భంలోముగ్గరుమరణించడం,మరోముగ్గురు గాయపడ డం బాధాకరమైన విషయం అని ముక్కా. వరలక్ష్మి పేర్కొన్నారు. మరణిం చిన వారి కుటుంబాలకు సంతాపాన్ని తెలిపారు. మరణించిన వారి గ్రామాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి లక్షరుపాయలు ఆర్థికసాయాన్నిముక్కారూపానందరెడ్డిట్రస్ట్ద్వారాస్వయంగా అందించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరంఏనుగులదాడిలోగాయపడితిరుపతిఆసుపత్రిలో చికిత్సపొందు తున్నవారినిఆసుపత్రిలోపరామార్సించి ఒక్కొక్కరికి 25 వేల అందించారు.

# క్యాట్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం



**రాయచోటి ప్రతినిధి,మేజర్న్యూస్ :** రాయచోటి పట్టణం మాసాపేట లోని శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ బోర్డింగ్ స్కూల్ (సి.బి.ఎస్.సి) విద్యార్థులు కాట్ ఒలంపియాడ్ వెలువరించిన లెవల్ -2 ఫలితాల్లో 15 మంది నగదు పురస్కారాలు 62 మంది మెడల్స్ 152 మంది మెరీట్ సర్టి ఫికెట్ లు సాధించారు.ఇంతటి విశేష ఫలితాలను సాధించినందుకు కడప డివిజన్ ఎ.జి.ఎమ్ డి. రమణయ్య విద్యార్థులను అభినం దించారు. దేశ వ్యాప్తంగా క్యాట్ ఒలంపియాడ్ సంస్థ గత ఏడాది డిసెంబర్ 8 న హైస్కూల్విద్యార్థులకునిర్వహించిన మ్యాథ్స్, ఫిజిక్స్,కెమిస్ట్రీ ఒలిపియాడ్ విభాగాల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఉత్తమ బహుమ తులను కైవశం చేసుకోవడం అభి నందనీయమని ప్రాంతీయ సంచా లకులు పి.మహబూబ్ బాషా అన్నారు.ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన అభినం దన కార్యక్రమంలో విజేతలకు వారి తల్లిదండ్రుల చేతు ల మీదుగా బహుమతులను ప్రదా నం చేశారు.శ్రీ చైతన్య మేనేజ్మెంట్ పొందుపరచిన అకాడమిక్ ప్లాన్ తోబాటు ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపడంవల్ల పోటీపరీక్ష ఏదై నప్పటికీ ఉత్తమ ఫలితాలను తమ విద్యార్థులే సొంతం చేసుకోగలుగు తున్నామని అన్నారు.ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ కళాభారతి కోఆ ర్డినేటర్ కుటుంబరావు వైస్ ప్రిన్సి పాల్ జీవానందం డీన్ శివప్రసాద్ ఇన్చార్జి నరసింహులు రెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎన్సిసి ఉత్తీర్ణత ధ్రువపత్రాల పంపిణీ

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం ఎన్సిసి ఏ సర్టిఫికెట్ ఉత్తీర్ణత పత్రాలనుప్రధానోపాధ్యాయులుఏబీఎన్ప్రసాద్అందచేశారు. ఈ సంద ర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉత్తమ క్రమశిక్షణ ఎన్సిసి తోనే సాధ్యమన్నారు. ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ 2022-24 బ్యాచ్ ఎన్సిసి క్యాడట్లు 2024 జనవరిలో పరీక్షకు 41 మంది హాజరు కాగా 37 మంది ఏ గ్రేడ్లు, నలుగురు బి గ్రేడ్లు పొంది వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. రెండు సంవత్సరాలు నేర్చుకున్న ఎన్సీసీ శిక్షణను, ఎన్సిసి ధ్రువపత్రాలను విద్య, ఉద్యోగ అవకాశాల్లో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు దుర్గరాజు, బాదుషా మొదలగువారు పాల్గొని ఉత్తీర్ణత సాధించిన ఎన్సిసి విద్యార్థులను అభినందించారు.



# ప్రజాదర్బార్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి

## ప్రతి కార్యకర్తకు తోడుగా నిలుస్తా





పులివెందుల, మేజర్‌న్యూస్: వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి తన సొంత నియోజకవర్గం పులివెందులలో రెండు రోజులు పర్యటించనున్నారు . బుధవారం బాక్రాపురంలోని తన నివాసంలో ప్రజలు పార్టీ కార్యకర్తలతో వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో భాగంగా ఇటీవల వైఎస్ఆర్సిపి పదవులు పొందిన పార్టీ నేతలు నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. వాటిలో భాగంగా 26వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న పద్మనాభ రెడ్డి లు కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి రాకతో పులివెందుల నియోజకవర్గం సందడి వాతావరణం నెలకొనడంతో జగన్మోహన్ రెడ్డి కలిసి ఎందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఎల్.వి. ప్రసాద్ సంస్థ ద్వారా ఆధునికీకరణ చేసిన రాజారెడ్డి ఐ ఇనిస్టిట్యూట్‌ను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌ను కలిసిన చెరుకూరి రవికుమార్



పోరుమామిళ్ల మేజర్ న్యూస్: బద్వేల్ టీడీపీ యువనాయకులు చెరుకూరి. రవి కుమార్ నాయుడు సచివాలయంలో మంత్రి నారా లోకేష్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. బద్వేల్ నియోజకవర్గంలో కార్యకర్తల పరిస్థితిని నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు, అలాగే నియోజకవర్గం వ్యాప్తంగా చాల చోట్ల ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్, డిగ్రీ కళాశాల లు శిధిలావస్థలో ఉన్నాయని, వాటికి త్వరితగతిన నిధులు కేటాయించి, కొత్త భవనాలు మంజూరు చెయ్యాలని వినతి పత్రం సమర్పించినట్లు రవి తెలిపారు. మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే వీటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం పట్ల చెరుకూరి. రవి కుమార్ నాయుడు హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

# రైతులు సేంద్రియ పద్ధతులు పాటించండి

## ఉత్పత్తుల ధృవీకరణ రాష్ట్ర అధికారి ఆర్.వెంకట సునీల్ కుమార్ రెడ్డి



కమలాపురం మేజర్ న్యూస్ : రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటించాలని సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణ రాష్ట్ర అధికారి ఆర్ వెంకట సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం కమలాపురం వ్యవ సాయ సబ్ డివిజన్లోని కమలాపురం వల్లూరు ఎర్రగుంట్ల మరియు వి.న్ పల్లి తదితర మండలాల్లో పని చేస్తున్న వ్యవసాయ అధికారులకు సిబ్బంది సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లోని రైతులు ఐ ఎన్ డి- జి ఏ పి పద్ధతిలో రైతులు సాగు చేసిన పప్పు శనగ పంటలను పరిశీలించామన్నారు సేంద్రియ పద్ధతిలో పండించిన శనగకు మార్కెట్ ధరకన్నా 20శాతం అధిక ధర లభిస్తుందని అన్నారు. ఈసందర్భంగా పప్పు శనగ పంటలో పోలం బడి కార్యక్రమాన్ని నిర్వ హించి, సేంద్రీయ ఉత్పత్తులపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సహాయ వ్యవసాయ సంచాలకు ఏవి నరసింహారెడ్డి మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతులపైన సేంద్రీయ పద్ధతుల్లోకి మారాలని తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఆయా మండలాల వ్యవసాయ అధికారులు సరస్వతి, సాయి జ్యోతి, శ్రీకాంత్ రెడ్డి, శ్యాం బాబు, వ్యవసాయ విస్తరణ అధికారి పి. దస్తగిరి గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# వీసీని కలిసిన గోవర్ధన్ రెడ్డి



కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : యోగి వేమన విశ్వ విద్యాలయం నూతన ఉపకులపతి ఆచార్య ఫణతి ప్రకాష్ బాబును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, వై. వి.యు. పూర్వ పాలకమండలి సభ్యులు ఎస్.గోవర్ధన్ రెడ్డి కలిశారు. పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వెంటనే ఉపాధి అవకాశాలు లభించే కోర్సులను తీసుకురావాలని వి.సి. దృష్టికి తెచ్చారు. పరిశోధనల్లో, అకడమిక్‌గా సుదీర్ఘ అనుభవం గల మీలాంటి వారిని ఉపకులపతిగా నియమించడం శుభ పరిణామన్నారు.

### వీసీని కలిసిన ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం

నూతన ఉపకులపతి ఆచార్య ఫణతి ప్రకాష్ బాబును ప్రైవేట్ డిగ్రీ బీఈడీ కళాశాలల కరస్పాండెంట్లు మంగళవారం కలిశారు. పూలమాలతో వీసీ ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల అభివృద్ధి, అవసరాలు విద్యార్థి విషయాలపై వారితో సేనేట్ హాల్లో సమావేశమైన విసి ప్రకాష్ బాబు పలు అంశాలు చర్చించారు. విశ్వ విద్యాలయ అభివృద్ధికి అందరి సహకారం అవసరమన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు మదన్ మోహన్ రెడ్డి, శ్రీనివాస్, ఒంటిగారి వెంకట సుబ్బన్నాయుడు తదితరులు ఉన్నారు.

# గజవహానం పైన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి



చాపాడు మేజర్‌న్యూస్ : అంగరంగ వైభవంగా జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా 6వ రోజు మంగళవారం సాయంత్రం శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి గజవాహనంపై భక్తులకు దర్శన మిచ్చారు. భాగవత అంతర్భాగమైన గజేంద్రమోక్షం ఘట్టంలో శ్రీహరి ఏనుగును కాపాడిన విధంగా, శరణు కోరే వారిని తాను సదా కాపాడతానని చాటి చెప్పడానికి 6వ రోజు రాత్రి గజవాహనంపై ఊరేగుతారు. గజ వాహనారూఢుడైన స్వామిని దర్శిస్తే ఏనుగంత సమస్య కూడా చీమలా తొలగిపోతుందని శాస్త్ర వచనం తెలియచేసింది.గజవాహనంపై విహరించే శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామిని దర్శిస్తే కొండంత సమస్య కూడా దూది పింజలా తేలిపోతుందని పెద్దలు అంటారు. అంతేకాదు ఐశ్వర్యానికి చిహ్నమైన గజవాహనంపై విహరించే శ్రీవీరభద్ర స్వామి దర్శనంతో ఐశ్వర్య ప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఈ వాహనసేవలో ఆలయ కమిటీ చైర్మన్ పి.వీరనారాయణ యాదవ్, ఆలయ ఈవో శ్రీనివాస్,అర్చకులు నరేంద్ర శర్మ, నాగ శివప్రసాద్ శర్మ, భరత్ కుమార్ శర్మ, రామ గోవిందయ్య శర్మ , మరియు ఆలయ సిబ్బంది పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# దిగ్విజయంగా ముగిసిన “జ్ఞాన జ్యోతి ” అంగన్వాడి కార్యకర్తల అభ్యసన కార్యక్రమాలు



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని బాలికోన్నత పాఠశాలలో గత ఆరు రోజుల నుంచి అంగన్వాడి కార్యకర్తలకు “పునాది అభ్యసన పై ”జ్ఞాన జ్యోతి” శిక్షణ కార్యక్రమం”దిగ్విజయంగా ముగిసిందని, ఎంఈఓ, కోర్సు డైరెక్టర్, పీ.ఎం. ప్రేమ్‌సాగర్, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పీ.జే. కవిత అన్నారు. మంగళవారం ముగింపు కార్యక్రమంలో భాగంగా, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈ ఆరు రోజులు మీరు నేర్చుకున్న టిఎల్‌ఎం ను మీ అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు నేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసి వారిని నర్సరీ నుండి ఒకటవ తరగతికి తయారు చేయాల్సిన బాధ్యత మీ పైన ఉందని తెలిపారు. అలాగే అందరు కలిసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని చెప్పారు. అనంతరం కార్యకర్తలకు, ఆటలు, పాటలు, నృత్యాలు, అభినయ గేయాలు, ఇంకా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను చేసి వారికి సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్పీలు కృష్ణారెడ్డి, ప్రభాకర్, శివారెడ్డి, సీఆర్పీలు మధుసూదన్ రావు, జోహార్ తాజ్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలిన గడ్డివాములను పరిశీలించిన: తాసిల్దార్ శ్రీవాణి



వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దిగువపల్లె గ్రామంలో సోమవారం 9 గడ్డివాములు దగ్ధమైన సంఘటన స్థలాన్ని మంగళవారం వల్లూరు తహసిల్దార్ శ్రీవాణి, టిడిపి వల్లూరు మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డిలు పరిశీలించారు, అగ్ని ప్రమాదం గురించి వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు, ప్రమాదంలో జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు, నష్టతీవ్రతను ఉన్నతాధికారులకు తెలియజేసి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని బాధితులకు భరోసా కల్పించారు..

# బాలికోన్నత పాఠశాలలో 28వ తేదీన ఘనంగా సైన్స్ ఫెయిర్



కలసపాడు మేజర్ న్యూస్ : ప్రస్తుతం ఉన్న సమాజంలో పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థుల శక్తి సామర్థ్యాలను పరిశీలించేందుకు ఉపాధ్యాయ బృందం కలిసి, ఈనెల 28వ తేదీన జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని ప్రధానోపాధ్యాయురాలు పీజే కవిత అన్నారు. కలసపాడు మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత, పాఠశాలల విద్యార్థులు, పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# చింతకుంట బాబు కుమార్

### అంధులకు అన్నదానం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణం కచేరి రోడ్డు శ్రీ వీరనారాయణ అందుల ఆశ్రమం నందు మంగళవారం చింతకుంట దస్తగిరి మొదటి వర్ధంతి సందర్భంగా అన్నదానము ఏర్పాటు చేశారు. మానవుని సేవయే మాధవుని సేవ అని ప్రతి ఒక్కరూ సహాయం చేయాలి అని తెలిపారు కుటుంబ సభ్యులు చింతకుంట బీబీ కుమారుడు చింతకుంట బాబు చింతకుంట కుమార్ కోడళ్ళు చింతకుంట నూర్జహాన్ చింతకుంట కుసుమాన్‌బి ఆశ్రమం నిర్వాహకులు అనిమెల రామ మోహన్ పాల్గొన్నారు.

# లింగాల మండలంలో ముగిసిన జ్ఞాన జ్యోతి అంగన్వాడీల శిక్షణా కార్యక్రమం



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలం పెద్దకుడాల జిల్లాపరిషత్ హైస్కూల్లో మహిళాశిశుసంక్షేమ శాఖ, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో 120 రోజుల పాటు కొనసాగిన అంగన్వాడీల జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం నేటితో ముగిసింది. లింగాల మండల విద్యాశాఖఅధికారి రామకృష్ణయ్య కోర్సు డైరెక్టర్‌గా వ్యవహరించిన ఈకార్యక్రమంలో, మాతాశిశుసంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు, పౌష్టికాహార ప్రాముఖ్యత, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, లింగవివక్షత, బాలికావిద్య, తదితర అంశాలపై లింగాల మండలంలోని అంగన్వాడి ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమంలో చివరి రోజున మండల విద్యాశాఖ అధికారి బి రామకృష్ణయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమం మహిళాశిశుసమగ్ర అభివృద్ధికి తోడ్పడేలా ఉందని, పిల్లలను శారీరకంగా, మానసికంగా, భాషాపరంగా, మేధోపరంగా తీర్చిదిద్ది, వారిలో అంతర్గతంగా దాగిఉన్నటువంటి సృజనాత్మకతను వెలికి తీసేలా కార్యక్రమాలను నిర్వహించాలని తెలియజేశారు. అంతేకాకుండా ఈ శిక్షణ కార్యక్రమం పిల్లలలో అభ్యసనను మెరుగుపరిచేలా, పునాది దశ బలోపేతంగా ఉండేలా కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్పిలు కె రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి , సి శివ ప్రసాద్ , శ్రావణి వెంకటలక్ష్మి , తదితర అంగన్వాడీ టీచర్స్ చురుగ్గా పాల్గొని జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సన్నద్ధం కావాలి

### విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండల పరిధిలోని సిద్దవరం, ఆదిత్యరాం పేట గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 56 మంది విద్యార్థులకు మంగళవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని అందజేశారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాయటానికి అవసరమైన అట్టలు, పౌచ్‌లు, హాల్ టికెట్ కవర్లు, పెన్నులు, పెన్సిల్లు వంటి స్టేషనరీ సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని పేద విద్యార్థులకు చదువు పరంగా బాసట గా నిలవడమే సంస్థ ప్రధాన లక్ష్యం అన్నారు. దాతల సాయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సన్నద్ధం కావాలని తెలియచేశారు. పోరుమామిళ్ళ మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థికి 10 వేల రూపాయలు నగదు బహుమతిని సంస్థ తరపున అందచేస్తామని ఉపాధ్యాయుడు బీరం రాంభూపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు జయరాం , హరి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదా కల్పించాలి

### ప్రజా సమస్యలపై పోరాడే యోధుడు జగన్మోహన్ రెడ్డి
### చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయి
### మాజీ ఎమ్మెల్సీ ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి

పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యలపై గళం వినిపించడానికి అసెంబ్లీలో జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదా కల్పించాలని, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు ప్రజా ఆగ్రహంలో ఆసన్నమయ్యాయని, జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా కల్పించాలని మాజీ ఎమ్మెల్సీ, వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం జగన్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా కల్పించాలంటే భయపడుతున్నాడని, చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో విఫలమయ్యాడని, జగన్మోహన్‌రెడ్డికి ప్రతిపక్ష హోదా ఇస్తే చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ అవినీతి కడిగిపారేస్తాడు అన్నారు. దేశంలోనే వైఎస్ఆర్సిపి 175 అసెంబ్లీ, 25 పార్లమెంటు స్థానాలతో రెండో స్థానంలో ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ప్రజలలో చరిష్మా తగ్గలేదన్నారు. మొన్న పవన్ కళ్యాణ్ రుయా ఆసుపత్రిలో ప్రసంగిస్తున్న సమయంలో అక్కడికి జగన్మోహన్ రెడ్డి వస్తే పరిస్థితి ఏ విధంగా తలకిందులైందో ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. పవన్ కళ్యాణ్ నిన్ను చంద్రబాబు నాయుడు కరివేపాకు లాగా వాడుకుంటున్నాడని, ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డికి అన్ని అంగుళం ఉన్నాయన్నారు. కేవలం కోరేది అసెంబ్లీలో ప్రజల కోసం పోరాడే దానికి సమయం ఇచ్చేదానికి ఈ పోరాటమని దీన్ని రకరకాలుగా మాట్లాడడం మంచిది కాదన్నారు. చంద్రబాబు నాయుడు మీద ప్రజలకు నమ్మకం లేక చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్‌తో అబద్ధాలన్నీ చెప్పించారన్నారు. చెప్పినా హామీల మీద పోరాటం చేయాల్సిన అవసరం నీకు ఉందా లేదా అన్నారు. ప్రధాన ప్రతిపక్ష హోదా జగన్మోహన్ రెడ్డికి ఇవ్వకుంటే ఇరవై ఒక్క స్థానం గెలిచిన నువ్వు పోషిస్తావా ప్రధాన ప్రతిపక్షం అని అన్నారు. తాత్కాలికంగా ఈరోజు నీకు లబ్ధి జరుగుతుందే కానీ శాశ్వతంగా నీకు భూస్థాపితం చేసేందుకే కుట్రలు జరుగుతున్నాయన్నారు. వైయస్ షర్మిల, చంద్రబాబు నాయుడు చెంచాగిరి చేస్తున్నావా అని ఆమెను ప్రశ్నించారు. వ్యక్తిగత సమస్యలు దృష్టిలో పెట్టుకుని కావాలని జగన్మోహన్ రెడ్డిని మాటలను మంచి పద్ధతి కాదన్నారు.



చంద్రబాబు నాయుడుకు క్రెడిబిలిటీ లేని వ్యక్తి అన్నారు. అసెంబ్లీలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల గురించి చర్చలు జరిపితేనే గాని విలువ ఉంటుంది కానీ ఊరికే కుర్చీలో కూర్చుంటే ఏమి వస్తుందని ఆయన ప్రశ్నించారు. సభ్యత్వం అనేది జగన్మోహన్ రెడ్డికి ఒక వెంట్రుకతో సమానం అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడం వల్ల జరిగే ఎటువంటి నష్టం వి రాష్ట్ర ప్రజలకు,ఈ రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలంటే పార్లమెంటరీ వ్యవస్థ కరెక్ట్‌గా జరగాలంటే అధికార పక్షం ఎంత అవసరమో, ప్రతిపక్షం అంతే అవసరమన్నారు. చాదస్థాన్ని వదిలిపెట్టి జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష నేతగా గుర్తించాలన్నారు. గుంటూరు జిల్లాలో మిర్చి రైతులకు అన్యాయం జరిగిందని జగన్మోహన్ రెడ్డి అక్కడికి వెళ్తే ఆయన చరిస్మా ఏమిటో అక్కడికి వచ్చిన జనాన్ని చూస్తేనే తెలుస్తుంది ఆయన చరిష్మా అన్నారు. వల్లభనేని వంశీని జైలు వద్దకు పరామర్శించడానికి గెలిచే అక్కడికి వచ్చిన జనాభానే చెప్తుంది ఆయనతో అని ఆయన గుర్తు చేశారు. అనవసరమైన మాటలు మాట్లాడడం మానుకోవాలి అన్నారు. ప్రజల ఆగ్రహంతో కొట్టుకొని పోయే రోజులు మీకు దగ్గరకు వచ్చాయన్నారు. ఇప్పటికైనా మేల్కొని ప్రజాస్వామ్యం స్ఫూర్తిని మీరు నింపాలన్నారు. ప్రజల యొక్క సమస్యలు నిలదీసే హక్కులు ప్రతిపక్షానది అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో లేకుంటే పవన్ కళ్యాణ్ నీవు వచ్చి ప్రధాన పోషక పోషించాలన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి తర్వాత అంతో ఇంట్లో విలువలు గల వ్యక్తివి పవన్ కళ్యాణ్ అని ఆయన అన్నారు ఇప్పటికైనా నువ్వు మేలుకొని లేకపోతే చంద్రబాబు నాయుడు నిన్ను భూస్థాపితం చేస్తారన్నారు. వైఎస్ షర్మిల ఇప్పటికైనా మేలుకోవాలని నీ వ్యక్తిగతం విమర్శలు పక్కనే పెట్టి పార్టీ కోసం పని చేయాలన్నారు.

# విద్యార్థులు క్రమ శిక్షణతో ఎదగాలి

### ఎంఇఓ జాఫర్ సాదిక్



వేంపల్లె, మేజర్‌న్యూస్: విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలని ఎంఇఓ జాఫర్ సాదిక్‌లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఉర్దూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓ జాఫర్ సాదిక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ అనేది ముఖ్యం అన్నారు. పదో తరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రణాళిక బద్ధంగా చదవాలని కోరారు. పరీక్షలకు సమయం తక్కువగా ఉన్నందున విద్యార్థులు టివిలకు, సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి అనేది అవసరం అన్నారు. పరీక్షలంటే భయం అనేది విద్యార్థుల్లో ఉండకూడదని చెప్పారు. అనంతరం అయా పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ - 2 స్టాలిన్ ఐజాక్, పాఠశాల హెచ్‌ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భద్రిపల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### వ్యవసాయ అధికారిని మ్యాగీ



చాపాడు, మేజర్‌న్యూస్ : చాపాడు మండలంలోని భద్రిపల్లె గ్రామం నందు మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మ్యాగీ పాల్గొన్నారు. అనంతరము మ్యాగీ మాట్లాడుతూ రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ ద్వారా రైతుకు ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇవ్వడం జరుగుతుందని తద్వారా ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు ఇతర వ్యవసాయానికి సంబంధించిన సేవలు పొందటానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి రైతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన పథకాలు పొందాలంటే ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు తప్పక చేయించుకోవాలని తెలిపారు. అనంతరం పొలమును పరిశీలించి ఎరువులు తగు మోతాదు లో వాడుకోవాలని సూచించారు. పొలంలో నీరు ఎక్కువగా నిలబడకుండా చూచుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విఏఏ సురేష్, జడ్.బి.ఎన్.ఎఫ్ స్టాఫ్, రైతులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ - యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రజ్ఞా వికాసం పరీక్ష

జమ్మలమడుగు మేజర్ న్యూస్:కడప జిల్లా వ్యాప్తంగా జరిగే ఈ ప్రజ్ఞా వికాస్ పరీక్షలను జయప్రదం చేయడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు జెర్మియ పాల్, పట్టణ సహాయ కార్యదర్శి హరిబాబూ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మలమడుగు ,మైలవరం మండలం లోని ప్రభుత్వ ప్రవేట్ స్కూళ్లలు జరుగుతున్న ప్రజ్ఞా వికాస పరీక్షను విజయవంతం అయ్యిందని తెలిపారు ఈ పరీక్షల వల్ల విద్యార్థులకు చాలా ఉపయోగ కరం అని అలాగే ఈ ప్రశ్న పత్రం నుంచి విద్యార్థులకు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో కనీసం 25 మార్కుల రూపం లో వస్తాయి అని తెలిపారు ఈ ప్రశ్న పత్రంను ప్రముఖ విద్యావేత్త కేఎస్ లక్ష్మణరావు ప్రస్తుత ఎమ్మెల్సి గారి పర్యవేక్షణ లో ఈ ప్రజ్ఞా వికాస్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులలో పరీక్ష భయాన్ని పోగొట్టడం కోసం



పదవ తరగతి మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నామని దానిలో భాగంగానే ఈ 10వ క్లాస్ పబ్లిక్ ఎగ్జామ్ వలన విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి ఉన్నత మార్కులు సాధించాలని, అటువంటి విద్యార్థులలో అవగాహన కల్పించడం కోసం పబ్లిక్ పరీక్షల పట్ల భయాన్ని పోగొట్టడం కోసం ఈ పరీక్షలను ఎస్ఎఫ్ఐ. యుటిఎఫ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ,కార్తీక్,నిరంజన్,నిఖిల్, అశోక్,చక్రవర్తి,శంకర్ పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు శివరాత్రి వేడుకలు

**శివుని చిత్రాలు, పుష్పాలంకరణ**




వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివుని చిత్రాలు, పుష్పాలంకరణలతో పాఠశాల ప్రాంగణం అందంగా అలంకరించారు. విద్యార్థులు శివుడి వేషధారణతో పాల్గొని నృత్య ప్రదర్శనలు చేశారు. పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం శివుని ఆరాధనకు అంకితం చేయబడిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఆధ్యాత్మిక అభ్యున్నతికి దోహద పడుతాయన్నారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనల పట్ల తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులను ప్రశంసించారు.

## సూపర్ సిక్స్, సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి**



వేంపల్లె, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్లో సూపర్ సిక్స్ హామీలు, సాగునీటి రంగానికి సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2024-25 ఆర్థిక ఏడాదిలో ఈ రెండు రంగాలను కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. కనీసం 2025-26 బడ్జెట్లో కేటాయింపులు చేయాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్లో సాగునీటి రంగానికి 15 శాతం మేర, రూ.45 వేల కోట్లు, అలాగే సూపర్ సిక్స్ హామీల అమలుకు రూ. లక్ష,10 వేల కోట్లు కేటాయించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## శివాలయానికి హుండి వితరణ చేసిన లొమడ గణేష్ రెడ్డి



చక్రాయపేట, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎర్రబొమ్మనపల్లి గ్రామంలో ఉన్న శివాలయంకు టీడిపి యువనాయకుడు లొమడ గణేష్ హుండి ని కానుకగా అందజేశారు. మహ శివరాత్రి సందర్భంగా తమ గ్రామంలో ఉన్న శివాలయానికి హుండిని ఇవ్వడం చాలా ఆనందంగా ఉందనీ ఆయన అన్నారు. పరమ శివుని ఆశీస్సులు నాతో పాటు తెలుగుదేశం పార్టీకి నాయకులకు ఉండాలని కోరుకోవడం జరిగిందనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు, శివాలయం పెద్దలు పాల్గొన్నారు.

## జ్ఞానజ్యోతి కార్యక్రమాన్ని పరిశీలించిన డిప్యూటీ డీఈవో



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర నందు జరుగుతున్న ఆరు రోజుల జ్ఞానజ్యోతి శిక్షణ కేంద్రాన్ని మంగళవారం ప్రొద్దుటూరు ఉప విద్యాశాఖాధికారిని మీనాక్షి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లల పోషణ ఆరోగ్యంతో పాటు ప్రారంభ జ్ఞానాభివృద్ధికి ఆట పాటల ద్వారా ఆహ్లాదకర వాతావరణంలో బీజాలు వేయాలని సలహానిచ్చారు. పాఠశాల నందు అంగన్వాడీ వర్కర్లకు 120 రోజుల జ్ఞానజ్యోతి శిక్షణ ముగింపు కార్యక్రమములో భాగంగా ఆరురోజుల పాటు జరిగిన శిక్షణా కార్యక్రమం నేటితో ముగిసినది. ఈ కార్యక్రమములో మండల విద్యాశాఖాధికారులు శివప్రసాద్, రామాంజనేయ రెడ్డి, మండల ఐసీడీఎస్ సూపర్వైజర్లు, ముగ్గురు డి ఆర్ పి లు, 62 మంది అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## మెడికల్ మాఫియాను అరికట్టడంలో విఫలమైన డ్రగ్ కంట్రోల్ అధికారులు..!

**మామూళ్ల మత్తులో అధికారులు - చుట్టపు చూపుగా మెడికల్ షాప్ తనిఖీలు.**
**సంపాదనే ధేయంగా అధిక ధరలకు విక్రయిస్తున్న మెడికల్ షాప్ యజమానులు**
**తల్లడిల్లుతున్న రోగులు - డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని..**



బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ పట్టణంలో ఉన్న మెడికల్ మాఫియాను అరికట్టడంలో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారని తూతూ మంత్రంగా పర్యవేక్షణ చేసి మెడికల్ షాప్ యాజమాన్యాలు ఇచ్చిన మామూలు మత్తులో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు వారి పర్యవేక్షణ లోపం కారణంగా సామాన్య రోగికి జేబులు ఖాళీ అవుతున్నాయని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ఘాటుగా విమర్శించారు. మంగళవారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ... బద్వేల్ పట్టణంలో విచ్చలవిడిగా మెడికల్ షాపులు అధికంగా ఉన్నాయని ప్రభుత్వ ఆదేశాలు మేరకు మెడికల్ షాప్ నిర్వహించేందుకు ఫార్మసిస్ట్ ఆధ్వర్యంలో మందులు విక్రయించాలని ఉండగా ఫార్మసిస్ట్ లేకుండానే మెడికల్ షాపుల్లో నిర్వాహ కులు నాసిరకం కంపెనీలు మందులు రోగులకు అమ్మకాల ద్వారా ముట్ట చెప్తున్నారని అదేవిధంగా అవసరం ఉన్నా లేకున్నా తమ షాపులకు వచ్చే రోగిని భయపెట్టి యాంటీబయోటిక్ పేరుతో వందల రూపాయలు విలువ చేసే మందులు అంటగట్టి రోగి జేబులు ఖాళీ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు డిస్కౌంట్ వచ్చే జనరిక్ మందులను సైతం వందలాది రూపాయలకు విక్రయిస్తూ అక్రమ అర్థనేతయంగా మెడికల్ షాప్ యాజమాన్యాలు విక్రయాలు జరుపుతున్నారని వీటిని అరికట్టడంలో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు నిర్లక్ష్యమే లేదా అధికంగా ముడుపులు చెందుతున్నా ఏమో కానీ సంబంధిత అధికారులను తనిఖీ చేయడంలో అశ్రద్ధవహిస్తున్నారని విమర్శించారు . రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, ఉన్నత అధికారులు ఈ మెడికల్ మాఫియా పైన దృష్టి పెట్టి పట్టణంలోని మెడికల్ షాపులను తనిఖీ చేసి అక్రమాలకు పాల్పడుతున్న మెడికల్ షాప్ లైసెన్సును రద్దు చేయాలని వారి డిమాండ్ చేశారు మరియు గతంలో లా అన్నా సంజీవిని లాంటి జనరిక్ మందుల షాపులను బద్వేల్ నియోజకవర్గంలో అన్ని మండలాలలో కూడా ఏర్పాటు చేయాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని కోరారు అంతేకాకుండా అడ్డగోలుగా ఔషధాలు అమ్మకాలు కొనసాగుతున్నాయని ఈ ఔషధ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం లేదని వారు తెలియజేశారు సీజన్ వ్యాధులు వస్తే వారు అదును చూసి వేలాది రూపాయలు చెల్లించి ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైనటువంటి వసతులు లేక డాక్టర్స్ లేక సామాన్య మధ్యతరగతి ప్రజలు మెడికల్ షాపులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొన్నదని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో సీజనల్ వ్యాధులకు అవసరముకు మందులను వసతులను ఏర్పాటు చేసే దిశగా ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటాలు నిర్వహిస్తామని వారి ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్కే ఆదిల్, ఉపాధ్యక్షులు యువరాజ్,బద్వేల్ రూరల్ కార్యదర్శి ఉప్పులూరు బాల గురయ్యా తదితరులు పాల్గొన్నారు.

## బెలుం గుహల సందర్శకుల దాహార్తి తీర్చిన ఏస్.యం.ఏస్ కంపెనీ

**కూల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఏస్.యం.ఏస్ కంపెనీ సివిఓ, మాజీ ఏఎస్పీ ఖలీల్ సౌదాగర్**



వేముల, మేజర్ న్యూస్: ఆ గ్రామంలో నిత్యం వేల సంఖ్యలో సందర్శకులు,చుట్టు పక్కల గ్రామాల నుంచి కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా ఆ గ్రామం లో ఉన్న గుహలను చూడటానికి వేల సంఖ్యలో ప్రజానీకం నిత్యం బెలుం గుహలకు వస్తూ ఉంటారు అందులో భాగంగా వేముల మండలం తుమ్మలపల్లి వద్ద ఉన్నటువంటి యుసిఐఎల్ ప్రాజెక్టు పరిధిలో ఉన్నటువంటి ఏస్.యం.ఏస్ లిమిటెడ్ కంపెనీ బృందం ఒక రోజు నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామం వద్ద ఉన్న బెలుం గుహలను సందర్శించి అక్కడ సందర్శకుల దాహార్తి కష్టాలు చూసి చలించిపోయిన ఏస్.యం.ఏస్ కంపెనీ డైరెక్టర్ కె రామచంద్ర రావు తమ కంపెనీ తరుపున సందర్శకుల దాహార్తి తీర్చడానికి కూల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకొని నేడు అందులో భాగంగా దాదాపు ఒక లక్ష రూపాయల వ్యయంతో కూల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ కూల్ వాటర్ ప్లాంట్ ను మంగళవారం ఏస్.యం.ఏస్ కంపెనీ సివిఓ, మాజీ ఏఎస్పీ ఖలీల్ సౌదాగర్, డిజియం సురేష్ బాబు,ఆంధ్ర ప్రదేశ్ పత్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్,కంపెనీ సిబ్బంది సురేష్ రెడ్డి , ఏపి టూరిజం బెలుం గుహలు మేనేజర్ అమర్నాథ్ రెడ్డి,వెంకట రెడ్డి, గిరి, నిజాముద్దీన్,శ్రీను,చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏస్.యం.ఏస్ కంపెనీ ఆద్వర్యం లో రాబోయే కాలంలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కూల్ వాటర్ ప్లాంట్ ద్వారా వేసవి కాలంలో చల్లటి నీరు త్రాగుతూ ఏస్.యం.ఏస్ కంపెనీ కూల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం తో సందర్శకులు హర్షం వ్యక్తం చేశారు. అంతకముందు ఏస్.యం.ఏస్ కంపెనీ సివిఓ,మాజీ ఏఎస్పీ ఖలీల్ సౌదాగర్, డిజియం సురేష్ బాబు,ఆంధ్ర ప్రదేశ్ పత్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ , ను టూరిజం సిబ్బంది దుశ్యాలువా బొకే పూలమాల తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఏస్.యం.ఏస్ సిబ్బంది సురేష్ రెడ్డి,ఆంధ్ర ప్రదేశ్ పత్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్, శివ శంకర్ రెడ్డి తో పాటు స్థానికులు ప్రజలు సందర్శకులు టూరిజం సిబ్బంది ఉన్నారు.

## ప్రజలకు సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాదర్బార్‌లో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి**





పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించడమే కూటం ప్రభుత్వం లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని ప్రజా దర్బార్ లో పులివెందుల టిడిపి ఇన్చార్జి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ లో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వ అధికారాలతో బిటెక్ రవి మాట్లాడి వెంటనే సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందించాలన్నదే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఇచ్చినటువంటి హామీలు ఒకటొకటిగా నెరవేర్చుకుంటూ ఇప్పటికే కొన్ని పథకాలు అమలుపరచడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వానికి ప్రజలు అందిస్తున్న ఆదర అభిమానాన్ని జగన్మోహన్ రెడ్డి ఓరవ లేక పోతున్నారని, తన రాజకీయ మనుగడ కోసం తప్పుడు ప్రచారాల చేస్తూ ప్రజలను మభ్య పెట్టే విధంగా చేస్తున్నారని, ప్రస్తుత పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి మాటలు రాష్ట్రవ్యాప్తంగా ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని, ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఆ సార్‌కి పచ్చదనం అంటే ఎంతో మక్కువ

**డివైడర్ పై ఏర్పాటు చేసినమొక్కలకి సంరక్షణ - వేలాది రూపాయలు వెచించి మొక్కలకు ప్రతిరోజు నీటి సరఫరా**





బద్వేల్, మేజర్‌న్యూస్. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన రహదారుల వెంబడి సుందరీకరణలో భాగంగా డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసిన మొక్కలకు ప్రతిరోజు సాయంత్రం మున్సిపాలిటీ సిబ్బంది ట్యాంకర్ల ద్వారా మునిసిపాలిటీ పరిధిలోని డివైడర్ పైన ఉన్న టువంటి మొక్కలకు మున్సిపల్ కమిషనర్ వాకమల్ల నరసింహారెడ్డి డిఈ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక ట్యాంకర్ ద్వారా మొక్కలకు నీటి సరఫరాను చేయడం పట్ల పలువురు స్థానికులు అదేవిధంగా రానున్నది వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆయన చెట్లకు నీరు సరఫరా చేస్తున్నాడు మరోపక్క పట్టణంలో పారిశుద్ధ్యం పై మంచినీటి సరఫరా విషయంలో కూడా సిబ్బందితో సమన్వయం చేసి ఎలాంటి మున్సిపాలిటీ ప్రజలు ఇబ్బందులకు లోనుకాకుండా ప్రణాళిక బద్ధంగా విధులు నిర్వహిస్తున్నారని స్థానికులు అభినంది స్తున్నారు. ఈ కార్యక్రమంలోట్యాంకర్ డ్రైవర్ వెంకటసుబ్బయ్య, మోటార్ మెకానిక్ ప్రసాద్ గా వేసవికాలంలో మొక్కలు ఎక్కడ కూడా వెండి పోకూడదనే ఉద్దేశంతో ప్రతిరోజు క్రమం తప్పకుండా చెట్లకు అవసరమైన నీటిని ప్రత్యేక ట్యాంకర్ ద్వారా సరఫరా చేపట్టడం వలన డివైడర్ పైన మొక్కలు ఆహ్లాదకరంగా పచ్చదనాన్ని తలపిస్తున్నాయి ప్రజలు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై పరిశీలన

**జిల్లాలో ఆరు గ్రామాలు ఎంపిక - నియమించిన బృందం సభ్యులు సర్వే**



రాజుపాళెం, మేజర్ న్యూస్: గడిచిన ఐదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన నాలుగు రకాలపథకాల అమలు సద్వినియోగంపై నియమించిన సర్వే బృందం సభ్యులు ఎంపిక చేసిన గ్రామాల్లో పర్యటించారు జిల్లాలోని ఆరు గ్రామాలను ఎంపిక చేశారు అందులో రాజుపాళెం మండలంలోని గోపాయ పల్లె పుణ్యక్షేత్రమైనవెల్లాల గ్రామాన్ని కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పరిశీలన చేస్తారు. మంగళవారం గోపాయ పల్లె గ్రామంలో కేంద్ర ప్రభుత్వం నియమించిన సంబోధి రీసెర్చ్ కమ్యూనికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ బృందం సభ్యులు పర్యటించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన,నేషనల్ రూరల్ లైవుల్ వుడ్ మిషన్, నేషనల్ సోషల్ అసిస్టెన్సీ ప్రోగ్రాం పెన్షన్ ల అమలుపై సర్వే బృందం ఆరా తీశారు. గ్రామంలోని కొన్ని నివాసాల వద్దకు వెళ్లి నేరుగా లబ్ధిదారులతో మాట్లాడారు పథకాల తీరుతెన్నులు సక్రమంగా అందుతున్నాయా లేదా అనేదానిపై వివరాలు సేకరించారు ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి షాకీర్ అలీ ఖాన్ గ్రామ పంచాయతి కార్యదర్శి దస్తగిరి రెడ్డి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఏనుగుల దాడిలో చనిపోయిన వారికి 10 లక్షల ఎక్స్ గ్రేసియా

**చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వం సహాయంతో నగదు రహిత చికిత్స**
**శివరాత్రి సందర్భంగా భక్తులెవరు అటవీ ప్రాంతం లోపలికి వెళ్ళరాదు**
**గుండ్లకోనలోని శివాలయం దగ్గరికి కేవలం నలుగురు భక్తులకు మాత్రమే అనుమతి**
**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలంలో జరిగిన ఏనుగుల దాడిలో చనిపోయిన వారికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తున్నామని, చికిత్స పొందుతున్న వారికి ప్రభుత్వం సహాయంతో నగదు రహిత చికిత్స అందిస్తున్నామని, శివరాత్రి సందర్భంగా భక్తులు ఎవరు అటవీ ప్రాంతంలోకి వెళ్లరాదని, గుండ్లకోన శివాలయం దగ్గరికి కేవలం నలుగురు భక్తులకు మాత్రమే అనుమతి అని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని విసి హాల్లో పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉలగట్టు పాడు మరియు కన్నగుంట ఎస్టి కాలనీలకు చెందిన కొంతమంది శివ భక్తులు కె.వి బావి బీట్ రేంజ్ నుండి తలకోన శివాలయానికి అడవి గుండా ప్రయాణం చేస్తుండగా వై కోట గ్రామం, కె.వి భవి బీట్ రేంజ్ దగ్గర మంగళవారం ఉదయం అడవి ఏనుగుల దాడిలో ముగ్గురు వ్యక్తులు చనిపోయారని, ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయని మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయని పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో నుండి వెళ్లడానికి ప్రయత్నం చేసినప్పుడు అటవీ శాఖ అధికారులు వారిని రిజర్వ్ అటవీ ప్రాంతం నుంచి వెళ్లకూడదని హెచ్చరించినప్పటికీ భక్తులు రిజర్వ్ అటవీ ప్రాంతం నుండి వెళ్లడం జరిగిందన్నారు. మార్గమధ్యంలో వారికి పిల్ల ఏనుగులు కనపడినప్పుడు గిన్నెలతో శబ్దాలు చేయడంతో తల్లి ఏనుగులు వారి మీద దాడి చేయడం జరిగింద న్నారు. చనిపోయిన తుపాకుల మణెమ్మ, తుపాకుల చందర్ రాయుడు, వంకాయల దినేష్ ల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వడం జరుగుతుందన్నారు. తీవ్రంగా గాయపడ్డ పరిగల రాజశేఖర్ అమర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ప్రాణాపాయం లేదని డాక్టర్లు చెప్పినట్టుగా పేర్కొన్నారు. తీవ్రంగా గాయపడ్డ మరో వ్యక్తి పాపమ్మ, రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని ప్రాణాపాయం లేదని పేర్కొన్నారు. మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారని వారు కోడూరు లోని సిహెచ్సిలో చికిత్స పొందుతున్నారు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మరియు ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్లు చికిత్స పొందుతున్న వారి బంధువులతో మాట్లాడి వైద్య సదుపాయాల అందిస్తున్నారు అన్నారు. చికిత్స పొందుతున్న వారందరికీ క్యాష్ లెస్ ట్రీట్మెంట్ ను ప్రభుత్వం కల్పించడం జరుగుతుందన్నారు. గాయాలైన వారికి చికిత్స తో పాటు రెండు లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించినట్లుగా పేర్కొన్నారు. శివరాత్రి పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ భక్తులందరికీ వివిధ సూచనలను చేశారు. బుధవారం శివ శివరాత్రి పండుగ సందర్భంగా భక్తులెవరు అడవి లోపలికి వెళ్ళకూడదని, అడవి లోపలికి టపాసులు తీసుకెళ్లరాదని, సూచించారు. శివాలయాలకు వెళ్ళేటప్పుడు అధికారిక రహదారులను మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. గుండ్లకోన శివాలయానికి వెళ్లే భక్తులు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా నలుగురిని మాత్రమే శివుడి ప్రతిమను తీసుకెళ్లేందుకు అనుమతించబడుతుందని తెలిపారు. ఈ పాత్రికేయ సమావేశంలో డిఆర్ఓ మధుసూదనరావు పాల్గొన్నారు.

# నేడు వీరభద్ర స్వామి దేవస్థానము నందు శివపార్వతుల కళ్యాణం.!



బద్వేల్, మేజర్‌న్యూస్ బద్వేల్ పట్టణంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి సందర్భంగా బుధవారం శివపార్వతుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని దేవస్థానం ఆలయ కమిటీ నిర్వాహకులుతెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక వీరభద్ర దేవస్థానం నందు ఆలయ నిర్వహణ అత్యంత వైభవంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించిన అనంతరం రాత్రి ప్రదోష వేళలో స్వామికి రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు. స్వామి వారి కళ్యాణం మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని అదేవిధంగా కళ్యాణ మహోత్సవము అనంతరం గుడి ఉత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేశా మన్నారు. కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ నిర్వాహ కులు కోరారు.

# మీట్, గ్రీట్ ప్రోగ్రాం : డాక్టర్ ప్రిన్సిపాల్ వి.సలీం భాష




కడప, మేజర్‌న్యూస్: స్థానిక ఎస్ ఽ ఆర్ అండ్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళ కళాశాల అటానమస్, మీట్ అండ్ గ్రీట్ ప్రోగ్రామ్ ప్రతిష్టాత్మకంగా డాక్టర్ వి సలీం బాషా ప్రిన్సిపాల్ ప్రారంభించారు. ఈ ప్రోగ్రాం యొక్క ప్రాధాన్యతను గురించి చెప్పడం జరిగినది. ఈ ప్రోగ్రాం ప్రతి నెల నాల్గవ శనివారం వివిధ రంగాలలో ఉన్న నిష్ణా తులను పిలిపించి విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించబడుతుంది. ఇందులో భాగంగా ముఖ్య అతిథి ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్. ఓ వెంకటేశ్వర రెడ్డి , పాల్గొన్నారు. ఈ ప్రోగ్రాంకు రెండవ సెమిస్టర్ బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ విద్యార్థినిలు 20 మంది హాజరు అయ్యారు ఈ సందర్భంగా విద్యార్థినులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ మనల్ని మనము ఏ విధముగా గుర్తించుకోవాలి, ఇతరులతో ఏ విధముగా నడుచుకోవాలి, మానసిక సమస్యలు, అకడమిక్, కెరియర్, రిలేషన్ షిప్స్, సోషియల్ లైఫ్, పర్సనల్ గ్రోత్ మరియు సెల్ఫ్ ఇంప్రూవ్మెంట్ ఏ విధముగా చేసుకోవాలో సూచిస్తూ తన జీవితంలో ఒత్తిడిని ఎలా జయించాలి మరియు సమయాన్ని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తమ వ్యక్తిగత మరియు జనరల్ డౌట్స్ ను చర్చించారు. విద్యార్థినులు అడిగిన ప్రశ్నలకు రిసోర్స్ పర్సన్ వెంకటేశ్వర్ రెడ్డి గారు చాలా ఓపికగా సమాధానాలు చెప్పడం జరిగింది. ఈ ప్రోగ్రాం డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ఈ ప్రోగ్రాం కన్వీనర్ శ్రీమతి పి .సుజాత మరియు ఆంగ్ల శాఖ అధ్యాపకులు డాక్టర్ బి.కేశవరెడ్డి , జి.పి ఆశలత,జి .అజమతుల్లా, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. గురువు రెడ్డి , అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎం గురు మోహన్ రెడ్డి , రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ వీరభద్రయ్య, ఐ క్యు ఏసీ కోఆర్డినేటర్ కృష్ణవేణి. ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# నిత్య పూజ కోన శివరాత్రి ఉత్సవాలకు భారీ బందోబస్తు ఏర్పాటు : ఒంటిమిట్ట సిఐ టి.బాబు



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండల కేంద్రమైన పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మంగళవారం నిత్య పూజ కోనశివరాత్రి ఉత్సవాలకు పోలీసుల బందోబస్తు పై సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ బాబు మాట్లాడుతూ నిత్య పూజ కోన మహాశివరాత్రి ఉత్సవాలకు సమర్థవంతంగా పనిచేసి విజయవంతం చేయాలన్నారు శివరాత్రి ఉత్సవాలకుప్రొద్దుటూరు, మైదుకూరు, కడప, కమలాపురం, తదితర మండలాల నుంచి 178 మంది పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సన్నిధానంలో జిల్లాస్పెషల్ పార్టీ పోలీసు లతో రోప్ పార్టీ మరియు బందోబస్తు ఏర్పాటు చేశామని, పంచలింగాల నుండి కాలినడకన వెళ్లే భక్తులు తగు జాగ్రత్తగా వెళ్లాలని మహాశివరాత్రి రోజున శివపార్వతుల కళ్యాణం ఊరేగింపు సమయంలో తమ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని భక్తులకు ఏమైనా సమస్య ఉంటే పోలీస్ కంట్రోల్ పాయింట్ వద్ద తెలియజేయాలని చెప్పినారు. ఈ బందోబస్తు నందు సర్కిల్ ఇన్స్పెక్టర్లు 5 మంది, సబ్ ఇన్స్పెక్టర్లు 9 మంది, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్, హెడ్ కానిస్టేబుల్స్, పోలీస్ కానిస్టేబుల్స్, మహిళా పోలీస్ కానిస్టేబుల్ లు 130 మంది, హొంగార్డ్ 20, డిస్టిక్ స్పెషల్ పార్టీ 8 మంది, డిస్టిక్ ఆర్మ్డ్ గార్డ్స్ 5 మంది బందోబస్తు డ్యూటీలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బందోబస్తు డ్యూటీ నిమిత్తము వచ్చిన వచ్చిన సిఐలు, ఎస్ఐలు మరియు సిద్ధవటం మండల మండల ఇంచార్జ్ ఎస్సై శివప్రసాద్, పోలీసు వారు పాల్గొన్నారు.

## మహా న్యూస్ భక్తి చానల్" ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కె కె చౌదరి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** మంగళగిరిలో మహా శివరాత్రి పర్వదినం రోజునమహాన్యూస్‌మూడవ ఛానల్ "మహా భక్తి" ఛానల్‌ని ప్రారంభిస్తున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఖాది గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కె కె చౌదరిని ఆహ్వానించి ఆహ్వాన పత్రికను అందజేసిన మహా న్యూస్ ఛానల్ .



## మానవ సేవకు మించిన సంతృప్తి మరొకటి లేదు

– కెనడా వాస్తవ్యులు సరళ దిలీప్ స్పష్టం




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వృత్తి రీత్యా కెనడాలో స్థిరపడిన సరళ దిలీప్ దంపతులు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు 2023 ఏప్రిల్ 25వ తారీఖు నుంచి ప్రతినెల 25వ తేదీ ఒక పూట పోషక విలువలతో కూడిన మాంసాహార భోజనం పిల్లలు,వృద్ధులకు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం సంస్థను సందర్శించి భవిష్యత్తులో కూడా మన సంస్థ కావలసిన సహాయ,సహకారాలు అందిస్తామని మాతోపాటు ఉన్న సహచరులు, అనుచరులు బంధువులు,మిత్రులు, శ్రేయోభిలాషులు అందరికీ తెలియజేసి సంస్థ కోసం మావంతు సేవా చేస్తామన్నారు.అన్నదాన వితరణ కార్యక్రమం ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు.పిల్లలందరికి తమ స్వహస్తాలతో మాంసా హారభోజనంవడ్డించి ఈ సందర్భంగా సంస్థ వ్యవ స్థాపకులు గిరిజమ్మాల్ యం.పి.ఆనందన్,జనరల్ సెక్రటరీ కవితా రాణి,అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.వి.యస్.బాబులు దిలీప్ దంపతులను, శానిటోరియం గుడ్ న్యూస్ ఏవియం విజయ్ కుమార్లను శాలువాతో సత్కరించి జ్ఞాపి కలను అందచేశారు.ఈ కార్యక్రమంలో బోధన,బోధనేతర సిబ్బందితోపాటు ఆనంద ఓల్డ్ ఏజ్ హోమ్ సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 28 నుండి శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి మహాకుంభాభిషేక మహోత్సవం

– జయప్రదం చేయాలని ఆర్యవైశ్య సంఘం కమిటీ పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :**
ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి మహాకుంభాభిషేక మహోత్సవ వేడుకలు ఈనెల 28వ తేదీ (శుక్రవారం) నుండి మార్చి 2వ తేదీ (ఆదివారం) వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు మదనపల్లె ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పూనగంటి ఓం ప్రకాష్,ప్రధాన కార్యదర్శి దేవతా సతీష్,కోశాధికారి సూరే గిరిధర్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి మహాకుంభాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించేం దుకు పటిష్టమైన ఏర్పాట్లు చేశామన్నారు.శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులైన జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి,వైశ్యకుల గురువులు శ్రీశ్రీ రామనాశ్రమ మహాస్వామిజీ,శ్రీశ్రీశ్రీ సమర్ధ సద్గురు దర్గామాతాజీ దర్గా స్వామిజీల దివ్య ఆశీస్సులతో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఫాల్గుణ 28వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు గురు ప్రార్ధన,మూలదేవత ప్రార్ధన,గోపూజ,గంగపూజ,మహాగణపతి పూజ, స్వస్తివాచనము,పంచగవ్యము,ఋత్వికరణము,నాందీ మాతృకా పూజ,రక్షాబంధనము,వాస్తు మండలా రాధనము,అంకురార్పణ,అగ్ని ప్రతిష్టాపన పూర్వక మహా గణపతి హెూమం,వాస్తు హెూమం,రక్షోజ్ఞ హెూమం, వాస్తు బలి,మహా మంగళ హారతి,తీర్ధ ప్రసాద వినియోగం,1వ తేదీ శనివారం ఉదయం 7 గంటలకు సుప్రభాత సేవ,మహా గణపతి ప్రార్ధన, స్వస్తివాచనం,కళశస్థాపన,వేద పారాయణం,అగ్ని ప్రతిష్టా పూర్వక మహాగణపతి హెూమం,నవగ్రహ హెూమం,మృత్యుంజయ హెూమం,నక్షత్ర శాంతి హెూమం,లఘు పూర్ణాహుతి,మహా మంగళ హారతి,తీర్ధ ప్రసాద వినియోగం సాయంత్రం 6 గంటలకు వేదపారాయణం,మహా గణపతి ప్రార్ధన, స్వస్తివాచనం,కళశారాధన,యంత్రారాధన,మహాసుద ర్శన హెూమం,లక్ష్మీనారాయణ హెూమం,రుద్ర హెూమం,కార్త్యవీర్యార్జున హెూమం, ధన్వంతరి హెూనుం,పరివార దేవతా హెూమం,లఘు పూర్ణా హుతి, అష్టావదాన సేవ,మహామంగళ హారతి,తీర్ధ ప్రసాద వినియోగం,2వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ,వేద పారాయణం,మహా గణపతి ప్రార్ధన,స్వస్తివాచనము,కళశారాధన,ప్రధాన దేవత మూల మంత్ర హెూమం,పరివార దేవతా హెూమం,అష్టదిక్పాలక హెూమం,మహా పూర్ణా హుతి, మహా కుంభాభిషేకం,మహా మంగళ హారతి, బ్రాహ్మణ ఆశీర్వాదం,తీర్ధ ప్రసాద వినియోగం జరుగునన్నారు.అదేవిధంగా మహా కుంభాభిషేక మహోత్సవం శ్రీకంచి కామకోటి పీఠాధిపతులైన జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వాముల అమృత హస్తములతో 2వ తేది ఆదివారం ఉదయం 9.58 గంటలకు శుభ మేష లగ్నమందు మహా కుంభాభిషేకం శాస్త్రోక్తం నిర్వహించ బడున న్నారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా టి.జి. వెంకటేష్ మాజీ రాజ్యసభ సభ్యులు,టి.జి.భరత్, ఏ.పి.రాష్ట్ర పరిశ్రమలు అండ్ వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమంత్రి,యం.షాజహాన్ బాషా శాసనసభ్యులు,దూండి రాకేష్,చైర్మెన్,ఏ.పి ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పోరేషన్, జి.భానుప్రకాష్ రెడ్డి,తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు ఇతర ప్రముఖులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు.కావునపట్టణప్రజలు,ఆర్యవైశ్య కులబాంధ వులుపెద్దఎత్తునతరలివచ్చితీర్థప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ఏనుగుల దాడిలో మృతులకు 20 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి

బాధ్యులపై చర్య తీసుకోవాలి: సిఐటీయు డిమాండ్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో, శివరాత్రి ఉత్సవాలు సందర్భంగా, సోమవారం రాత్రి ఉర్లగడ్డ పోడు, దళితులు గిరిజనులు, పేదలు 20 మంది పైగా కాలిబాటన, వై కోట గుండాల కోన మీదుగా, తలకోనకు, బయలు దేరినారని, శేషాచల అడవుల్లో ఏనుగుల గుంపు, దాడి చేయడంతో, ముగ్గురు అక్కడకక్కడే మృతి చెందడం,మరోపదిమందితీవ్రర గాయాలపడినారని, మృతల కుటుంబాలకు 20 లక్షల ఎక్స్గ్రేషియా, తీవ్ర గాయపడిన వారికి, 10 లక్షలు, ఎక్స్గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని, క్షతగ్రాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, సిఐటీయు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, సిఐటీయు కోడూరు మండల కార్యదర్శి, పి.జాన్ ప్రసాద్, ఓబులవారిపల్లి మండలం సిఐటీయు కార్యదర్శి నాగిపోగు పెంచలయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు, ఎస్ .లతీఫ్, లు డిమాండ్ చేశారు. కోడూరు ప్రభుత్వ హాస్పిటల్లో, గాయపడిన బాధితులను పరామర్శించి, వారు విలేకరులతో మాట్లాడుతూ, దట్టమైన శేషాచల అడవులకు, ఫారెస్ట్ అధికారులు, ఎలా అనుమతిం చారని ప్రశ్నించారు. ఒకవేళ అనుమతించుంటే, ఫారెస్ట్, అధికారులు, వాచెన్ గార్డెన్లో, భద్రత వైఫల్యం వల్లే, ఈ ఘటన జరిగిందని ఆరోపించారు. దీన్నిబట్టి ఫారెస్ట్ అధికారులు అక్రమ ఎర్ర చందనం ఎలా కాపాడుతున్నారు అర్ధమవుతుందన్నారు. బాధ్యతారహితంగా పనిచేసిన ఫారెస్ట్ అధికారులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో, ఇటువంటి సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు.



## రాయలసీమ మాలల సింహగర్జన సభను జయప్రదం చేయండి

– రాయలసీమ మాలమహానాడు అధ్యక్షుడు యమల సుదర్శనం పిలుపు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** మార్చి 23 తేదిన తిరుపతిలో మాలల సింహగర్జన సభను విజయ వంతం చేయాలని రాయలసీమ మాలమహానాడు అధ్యక్షుడు డాక్టర్ యమలా సుదర్శనం పిలుపు నిచ్చారు.ఇందులో భాగంగా మంగళవారం బి.కొత్తకోట పట్టణం,జ్యోతి చౌక్,అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యమలా సుదర్శనం మాట్లాడుతూ మాలల హక్కుల సాధనే లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నా మన్నారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలో చించాల న్నారు.కావున నియోజకవర్గంలోని మాలలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపు ని చ్చారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు దార్ల నరసింహులు,సంకు హరికృష్ణ,గుండా మనో హర్,మల్లెలమోహన్,విశ్వనాథ్,రామచంద్ర, నరసిం హులు, శంకర, రమేష్ ,శ్రీరాములు పాల్గొన్నారు.

## పరమశివుడి కృపాకటాక్షాలతో ప్రజలు ఆనందంగా జీవించాలి

– కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆకాంక్ష



**మదనపల్లె,మేజర్ న్యూస్ :**
పరమశివుడి కృపాకటాక్షాలతో నియోజకవర్గంలోని ప్రజలు సంతోషంగా జీవించాలని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రముఖ హిందూ పర్వదినాల్లో మహాశివరాత్రి ఒకటన్నారు.ఈ పర్వదినానికి వారం రోజులు ముందు నుండి మాఘస్నానాలు చేసి ఆపరమేశ్వరుడిపై భక్తిని చాటుకుంటారన్నారు. మరికొంత మంది శివమాల ధరించి నిష్టతో ఉండి శివరాత్రి రోజున స్వామి వారికి ఇరుముడులు చెల్లిస్తార న్నారు. అదేవిధంగా శివరాత్రి రోజున శైవాలయాల వద్ద హరికథలు, డ్రామా లు, చెక్కభజనలతో భక్తులను ఆనంది ంప చేస్తారన్నారు. అంతేకాకుండా పర్వదినాన జాగారం అనేది ప్రముఖ అంశం అన్నారు.కావున ప్రజలందరికీ మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలియ జేస్తూ, భక్తిశ్రద్ధలతోపం డుగను జరుపుకోవా లని కోరుకు న్నారు. ఈ కార్యక్ర మంలో కురవంక యువ నాయకులు బోయపాటి మురళి నాయుడు, ఎంఆర్పి యస్ జిల్లాసెక్రటరీఆరేటి వాసు, బివైయస్ పునీత్, ఆలిం డియా బంజారా సంఘం జన రల్‌సెక్రటరీశీ నానాయక్, మాజీసైనికుడు శివారెడ్డి ,బందార్ల వేణు, చిప్పిలి హరి,శేఖర్,ఆది పాల్గొన్నారు.

# ఎనర్జీ అసిస్టెంట్లకి పనిభారం తగ్గించి,సమస్యలను పరిష్కరించాలి

- గ్రామ,వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగులమా? లేక విద్యుత్ శాఖ ఉద్యోగులమా? తేల్చి ఏకపాలన క్రిందికి తేవాలని గ్రామ,వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సాంబశివ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మంగళవారం రాష్ట్ర కమిటీ నుంచి పేర్నేటి సుధీర్ బాబు మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో భాగంగా 7329 మంది ఎనర్జీ అసిస్టెంట్/సెక్రటరీలుగా నియమించబడ్డారనీ ఇందులో పనిచేసే మాతోపాటు 20 కేటగిరిలకు చెందిన ఉద్యోగులు వారికి కేటాయించిన సచివాలయ పరిధిలోని విధులను మాత్రమే నిర్వహిస్తున్నారన్నారు.కానీ ఎనర్జీ సెక్రటరీ (జేఎల్ఎంగ్రేడ్-2)లు మాత్రం గ్రామ సచివాలయం పరిధి దాటి సుమారు 15 కిలోమీటర్ల పైబడి సీనియర్ విద్యుత్ ఉద్యోగులు చేసే పనిని సైతం చేస్తున్నామన్నారు.క్రిందిస్థాయిలో జేఎల్ఎం గ్రేడ్-2లే సరైన పద్ధతిలో విధులను నిర్వర్తిస్తు న్నారని, గ్రామ,వార్డు సచివాలయ (జీ.ఎస్.డబ్ల్యూ. ఎస్) శాఖ ఇచ్చిన జాబ్ చార్ట్ అమలుతోపాటు విద్యుత్ శాఖ ఉద్యోగుల జాబ్ ను కూడా మొదటి నుండి అనుసరిస్తున్నార న్నారు.విపరీతమైన పనిఒత్తిడి కారణంగా ఇప్పటికే పలురకాల విద్యుత్ ప్రమాదాలతో 120 మందికి పైబడి చనిపోగా,మరో 200 మందికి పైబడి శరీర భాగాలు కాలిపోవడం, అంగవైకల్యం చెందడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికీ ఎనర్జీ అసిస్టెంట్లు సచివాలయ ఉద్యోగులా లేక విద్యుత్ ఉద్యోగులా తేల్చుకోలేని పరిస్థితులలో పని చేస్తున్నారన్నాని, చాలాచోట్ల ఎంపీడీఓ,మున్సిపల్ కమీషనర్లు ఎనర్జీ అసిస్టెంట్/ఎనర్జీ సెక్రటరీలు సచివాలయ ఉద్యోగులే సర్వేలు,పెన్షన్ పంపిణీ చేయాల్సిందేనంటూ ఆదేశాలిస్తున్నార న్నారు.ఎనర్జీఅసిస్టెంట్/ఎనర్జీ సెక్రటరీలను జీ.ఎస్. డబ్ల్యూ.ఎస్ ఉద్యోగులుగా గుర్తించాలని,010 ద్వారా వేతనాలు చెల్లించాలని, సచివాలయ జాబ్ చార్ట్ ను మాత్రమే అమలుకు ఆదేశాలు ఇవ్వాలని,ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.మా న్యాయపరమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు.

# అట్టహాసంగా విశ్వం స్కూల్ సిబిఎస్సి వార్షికోత్సవ వేడుకలు





**కురబలకోట,మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలో గల విశ్వం స్కూల్ సి.బి.ఎస్.సి వార్షిక మరియు గ్రాడ్యుయేషన్ డేతో కిండర్ గార్టెన్ ఆనంద క్షణాల మధ్య ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జి.రాజేంద్ర బాబు ( హెడ్ మాస్టర్ వీ.ఎం.హెచ్.పి, మదనపల్లె) తన రాకతో కార్యక్రమాన్ని అలంకరించారు. సభకు హాజరైన ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించడంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల కోసం సమయం కేటాయిస్తూ వారికి విద్యాబుద్ధులను సద్గుణాలను మంచి ప్రవర్తనను సంస్కారాన్ని అందించాలని తెలిపారు.ప్రీ ప్రైమరీ విద్యార్థులు తమ ఆరాధ్య నృత్యం,స్కిట్, పఠనం పిరమిడ్ నిర్మాణంతో ప్రేక్షకులను అలరించడంతో కార్యక్రమం ప్రారంభమైంది.నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు సాంప్రదాయ విలువలనునొక్కిచెప్పాయి. రంగురంగుల కాస్ట్యూమ్స్ మూమెంట్స్ ఈ రోజుకి ఉత్సాహాన్ని ఇచ్చాయి.ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాజేంద్రప్రసాద్ కి విశ్వం విద్యాసంస్థల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినప్రిన్సిపల్డాక్టర్ జె.రోజ్లిన్ ప్రియాకి, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.

# తెప్పదటకు ముందు జోడు మల్లన్న తెప్ప దాటిన తర్వాత బోడి మల్లన్న అంటున్న చంద్రబాబు

**పీలేరు మేజర్న్యూస్ :** గత ఐదు సంవత్సరాల రాక్షస పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా వేలమంది ముఖ్య నాయకులు జైలుకు వెళ్లారు. ఇందులో భాగంగా పీలేరు తంబళ్లపల్లి పుంగనూరు మదనపల్లి నియోజకవర్గాలలో టిడిపి నాయకులు అక్రమ కేసులతో సుమారు 200 మంది వైసీపీ నాయకులు పెట్టిన అక్రమ కేసులతో జైలుకు వెళ్లారు. పీలేరు మదనపల్లి సబ్ జైలులో ఉన్నవారిని చంద్రబాబు వచ్చి పరామర్శించారు. టిడిపి అధికారానికి వచ్చిన వెంటనే పోలీసుల తాటతీ స్తానని. వైసీపీ నాయకుల తోలు తీస్తానని పాపాల పెద్దిరెడ్డి నీ అంతు చూస్తానని ఆవేశంతో అన్నారు. ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికల తేదీ ప్రకటించడంతో అభ్యర్థులు ప్రచారాలలో మునిగిపోయారు. అనేక సందర్భాలలో అనేక సమావేశాలలో జైలుకు వెళ్లిన వారు పార్టీ జెండాలు మోసిన వారిని మరచిపోనని పార్టీ కార్యకర్తలే నా ఊపిరి అని వారి రుణం తీర్చుకుంటానని చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. ఆరు నెలల పాలనలో గతంలో చేసిన అప్పుల ఊబి నుండి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయుటకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహాయంతో లక్షల కోట్ల రూపాయలు తెస్తున్నారు. విదేశాలకు వెళ్లి పరిశ్రమల నిర్మాణానికి నిరుద్యోగులకు ఉపాధి కల్పించుటకు పారిశ్రామికవేతలను ఆహ్వానించారు. అయితే జెండా మోసిన వారిని , జైలుకు వెళ్లిన వారిని మరిచిపోయారు. ఈ నాలుగు నియోజక వర్గాలలో నాయకులకు ఒక డైరెక్టర్ పదవి కూడా ఇవ్వలేదు. గత రెండు అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఓటమి పొందారు. సుమారు 10 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. గత ఐదు సంవత్సరాల పాలనలో అక్రమంగా ఆక్రమించుకుని అమ్ముకుంటున్న వైసీపీ నాయకులపై ఎదురు తిరిగి సుమారు 100 కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములను కిషోర్ కుమార్ రెడ్డి కాపాడారు. ఇతని ధైర్యాన్ని అనేక సందర్భాలలో చంద్రబాబు కొనియాడారు. పీలేరు నుండి ఆయన భారీ మెజారిటీతో గెలిచారు. మంత్రి పదవి వస్తుందని అందరూ ఆశించారు. అయితే చంద్రబాబునాయుడుఆయనకి మంత్రి పదవి ఇవ్వకపోగా పార్టీ కోసం జైలుకు వెళ్లిన వారిని,జెండామోసినవారినిఇప్పటికైనా గుర్తించి వారికి సముచిత స్థానము ఇవ్వాలనినాలుగునియోజకవర్గాలలోనినాయకులుకార్యకర్తలు ఎదురుచూస్తున్నారు

# టి.బి.విముక్తి పంచాయతీలలో క్షేత్ర పరిశీలన,సమీక్ష

- డాక్టర్ రమేష్ బాబు వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** మదనపల్లి టి. బి.యూనిట్ పరిధిలో ఐదు పంచాయతీలు మరియు వాయల్పాడు టి.బి.యూనిట్ పరిధిలో ఆరు పంచాయతీలు టి.బి.ముక్తి పంచాయతీలుగా గుర్తించడం జరిగింది.ఇందు కొరకు మంగళవారం మదనపల్లిలో త్యాగరాజ వీధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంబంధించిన పంచాయతీల ఎమ్.ఎల్.హెచ్.పిలు,ఏ.ఎన్.ఎంలు,టి.బి.నోడల్ అధికారులు, టి.బి. ట్రీట్మెంట్ పర్యవేక్షణ సిబ్బందితో మదనపల్లి డివిజన్ టి.బి.నోడల్ అధికారి డాక్టర్ రమేష్ బాబు సమీక్ష సమావేశం టి.బి.యూనిట్ వైద్యులు డాక్టర్ శ్రీధర్ డాక్టర్ ఫరఖాన్లతో కలసి రికార్డ్స్ పరిశీలించి అనంతరం నిమ్మనపల్లి మండలంలోని కొండయ్యగారి పల్లి,తవళం గ్రామాల్లోకి పర్యటించి గత ఆరు నెలలుగా టి.బి.మందులు తింటున్న వారిని కలసి వారి యొక్క అభిప్రాయం తెలుసుకుని సంతృప్తి వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ,టి.బి పర్యవేక్షకులు ప్రభాకర్,నాగిరెడ్డి,దేవేంద్ర,భూపతి,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

# మహాశివరాత్రి పర్వదినం వేళ శివాలయాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

- మదనపల్లి -1 డిపో మేనేజర్ వెంకటరమణా రెడ్డి వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** మహాశివరాత్రి మదనపల్లి -1 డిపో పరిధిలోశైవక్షేత్రాలకుప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ వెంకట రమణా రెడ్డి తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మదనపల్లి - తంబళ్లపల్లి మల్లయ్య కొండ క్రిందికి - 20 బస్సులు, తంబళ్ల పల్లి - రాగిమాను మల్లయ్యకొండ క్రిందికి - 10 బస్సులు,మల్లయ్యకొండ క్రింద నుండి మల్లయ్యకొండపైకి - 35 బస్సులు,బి.కొత్తకోట - మల్లయ్య కొండ క్రిందికి -2 బస్సులు, మొలకల చెరువు - మల్లయ్యకొండ క్రిందికి - 2 బస్సులు,పెద్దమండ్యం - మలయ్యకొండ క్రిందికి - 2 బస్సులు, అంగళ్ళు - చిన్న మల్లయ్య కొండకు- 10బస్సులు చొప్పున సర్వీసులను నడుపుతున్నట్లు పేర్కొన్నారు. కావున ప్రజలు,శైవభక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఆర్టీసీపప్రయాణం సురక్షితం సుఖవంతమని ఆయన పేర్కొన్నారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి




**సంబేపల్లి మేజర్న్యూస్ :** విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సంబేపల్లి మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల 11 వ స్కూల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సోదరుడు టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు బాగా చదవాలని ఎన్నో ఆశలు ఉంటాయని వారి ఆశలు నెరవేర్చేందుకు ఇప్పటినుంచే విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధన దిశగా ముందుకు వెళ్లాలన్నారు. సంబేపల్లి మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల11వ స్కూల్ డే సెలబ్రేషన్స్ కు నేను రావడం ఎంతో సంతోషంగా ఉందని డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీ పరీక్షలలో గెలుపొందిన విజేతలకు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ని స్కూల్ యాజమాన్యం శాలవాతో ఘనంగా సన్మానించారు.

# అభయ ప్రధాత అఖండ మల్లేశ్వరుడి శివరాత్రి ఏర్పాట్లు షురూ



**కురబలకోట మేజర్ న్యూస్ :** అంగళ్ళు సమీపంలో వెలసిన అఖండ మల్లేశ్వరుడు అభయప్రదాతగా విరాజిల్లుతున్నాడు. మూడు కొండలకు మధ్యలో వెలసిన ఈ శివాలయం ఎంతో ప్రసిద్ధి కాంచింది.భక్తుల కోరినకోరికలు తీర్చే ప్రసన్నుడిగా విరాజిల్లుతున్నాడు.అందరికీ అందుబాటులో ఉండడమేకాక పిల్లలు పెద్దలందరికీ ఈ ఆలయంలో ప్రవేశం ఉంది.ఈ దేవస్థానాన్ని గత 30 సంవత్సరాలుగా చైర్మన్ కాకర్ల కృష్ణమూర్తి అత్యంత అభివృద్ధి పథంలో నడుపుతున్నారు.కొండకు తారురోడ్డుతో పాటు మంచినీటి సౌకర్యం కల్పించారు.అంతేకాకుండా అక్కడికి వచ్చే యాత్రికులకు బస చెయ్యడానికి షెల్టర్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. దీంతో ఇక్కడికి అధిక వచ్చే భక్తుల విపరీతంగా పెరిగిపోతోంది. జరగబోయే శివరాత్రికి భక్తులకు అన్నదానంతోపాటు బస్సు సౌకర్యంకూడా ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం దేవస్థానానికివచ్చేభక్తుల కు అన్నిరకాలఏర్పాట్లు చేశామని ఈ శివరాత్రికి నలుమూలలనుంచి భక్తులు శివయ్యను దర్శించు కోవచ్చని సూచించారు



## ఉచిత కంటి అద్దాలు సద్వినియోగం చేసుకోవాలి

### మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రావు



పులివెందుల, మేజర్‌న్యూస్ : జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం లో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నేత్ర వైద్యాధికారి సుధాకర్ రవణప్ప సత్రం, రవీంద్ర నాథ్ ఉన్నత పాఠశాలలు మరియు బ్రాహ్మణ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గతంలో కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం గల వారిని గుర్తించడం జరిగింది. అలా గుర్తించబడిన దృష్టి లోపం గల విద్యార్థిని లకు మంగళవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారం తో నేత్ర వైద్యాధికారి సుధాకర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రావు, ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు, రామచంద్ర రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజుల చేతులమీదుగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందజేసే కంటి అద్దాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి అలాగే దృష్టి లోపం నివారణ కొరకు ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉంటూ, విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తద్వారా తల్లిదండ్రులకు, గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త రమీజ , వైకాపా విద్యార్థి విభాగం నాయకులు రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవన నిర్మాణం విద్యుత్ సరఫరా కొరకు చందా రమేష్ రెడ్డి రూ. 35,600ల విరాళం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణం జగనన్న కాలనీకి వెళ్లే 100 అడుగుల దారిలో నిర్మిస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం కొరకు నూతన విద్యుత్ కనెక్షన్ కోసం 35,600 అవసరం ఉన్న విషయం తెలుసుకున్న ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ చందా రమేష్ రెడ్డి స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి మంగళవారం విరాళం మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్బంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి సేవలు విస్తృత వ్యాప్తి కొరకు భవనం అవసరం ఎంతైనా ఉందని, ప్రతి ఒక్కరు సేవా దృక్పథం తో నూతన భవన నిర్మాణం పూర్తి అయ్యేందుకు సహాయ సహకారాలు అందించాలని, అందులో భాగంగా నే నావంతు బాధ్యత గా నూతన విద్యుత్ కనెక్షన్ కొరకు అవసరమైన 35,600 రూపాయలు విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా రాజు మాట్లాడుతూ విరాళం అందజేసిన రమేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భవన నిర్మాణంలో భాగస్వాములు కాదలచిన వారు 9866727534 లేదా 9966509364 లకు సంప్రదించాలన్నారు.

## శివరాత్రికి ఏర్పాట్లు పూర్తి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్: కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణం బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి సందర్భంగా బుధవారం కమిటీ కార్యదర్శి, అర్చకులు మధు స్వామి పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. ఆలయ అర్చకులు మధు స్వామి మాట్లాడుతూ భక్తులకు స్వామి అమ్మవారిని దర్శనం కల్పించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. ఉదయం 10:30 నుండి పార్వతీ పరమేశ్వర కళ్యాణం నిర్వహించడం జరుగుతుంది. తదనంతరం మధ్యాహ్నం 1 గంటలకి అన్నసంతర్పణ, రాత్రి 7 గంటలకు రథోత్సవం, వెంబడి కోలాట ప్రదర్శన,రాత్రి 10.40 నిమిషల నుండి లింగోద్భవ అభిషేకం కలదు. కావున భక్తాదులందరూ స్వామి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి అనుగ్రహం పొందవలసిందిగా కోరారు. కావున భక్తులందరూ కూడా ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం

పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం మండలవ్యవసాయం అధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ చంటిమిరెడ్డి రవీంద్రారెడ్డి అనే రైతు అరటి పొలం, ఏటిఎం మోడల్‌లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అక్కడికి వచ్చిన ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి సార్ గారు గ్రామ రైతులతో మాట్లాడుతూ అందరూ కూడా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ పంటలు పండించాలని, భూమి ఆరోగ్యం మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది కనుక కచ్చితంగా ప్రతి ఒక రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలియజేశారు. గ్రామ రైతులు ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాకు ఎన్నో తెలియని విషయాలు తెలియజేసి పంటలు బాగా వచ్చేలా సలహాలు సూచనలు ఇచ్చినందుకు మంచిది మేడం, సార్ అని చెప్పి తెలియజేశారు అలాగే ఏటీఎం మోడల్ అనగా ఎనీ టైం మనీ అని అర్థం తెలియజేశారు అందరూ ఏటీఎం మోడల్ వేసుకోవాలని సూచించారు. దశపర్ణి కషాయం మరియు జిగురట్టల ఫీల్డ్ లో పెట్టుకోవడం వల్ల ఉపయోగాలు




అక్కడున్న రైతులు ల కు తెలియజేశారు అలాగే ద్రవజీవామృతం పంటకు పారించడం వల్ల పంట బలంగా ఉంటుందని వాటి గురించి తెలియజేశారు ఈ కార్యక్రమం లో మండల్ వ్యవసాయ అధికారి నాగలక్ష్మి, వి హెచ్ ఏ హరి,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎం టి భాస్కర్ రెడ్డి,ఎం ఎం యామినీ లత, సి డి ఐ సుభహన్ భీ వి ఓ ఏ నాగజ్యోతి , ఐసి ఆర్ పి లు , రైతులు పాల్గొన్నారు.

## సోనియమ్మ , షర్మిలమ్మ పై అవాకులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకోం

### ఇంకొక్కసారి సోనియమ్మ గురించి మాట్లాడితే రోజా,కడప సతీష్ రెడ్డి ఇళ్ల ముట్టడి చేస్తాం

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేలూరి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరిక

పులివెందుల, మేజర్‌న్యూస్ : వైసీపీ నాయకులకు దమ్ముంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నుండి కాంగ్రెస్ అనే పదం తీసివేయండి వైయస్ జగన్ తినే ప్రతి మెతుకు మీద సోనియమ్మ పేరు ఉంటుంది తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం వైసిపి నాయకులు మానుకోవాలని పులివెందుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేలూరి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ పై వైసీపీ నాయకులు సతీష్ విలేకరుల సమావేశంలో వైయస్ జగన్ ధైర్యం దమ్ము తెలవాలంటే సోనియా గాంధీ నీ అడగాలని కొంతమంది నాయకులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. వీళ్ళ వ్యాఖ్యలు సోనియమ్మను కించపరిచేటట్టు ఉన్నాయని సోనియా గాంధీని విమర్శించే స్థాయి వీళ్లది కాదు అని వేలూరు శ్రీనివాసరెడ్డి విమర్శించారు. స్థాయి నీ గురించి మాట్లాడితే సొంత కుటుంబ సభ్యులను చంపించి ఆ మరణాన్ని కూడా రాజకీయంగా వాడుకునే నీచ స్థాయి జగన్ ది అని. దేశం కోసం ఉగ్రవాదుల చెరలో ప్రాణాలు కోల్పోయిన మొక్కు వోని దీక్షతో ప్రజాస్వామ్యం పట్ల నిలబడింది సోనియా గాంధీ అని. మాటి మాటికి సోనియా గాంధీ పేరుని ప్రస్తావిస్తున్న నాయకుల ఇళ్లను ముట్టడిస్తామని. రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా అవకాశం వచ్చిన తృణప్రాయంగా తిరస్కరించిన మహోన్నత వ్యక్తి సోనిఅమ్మా అని వేలూరు తెలియజేశారు. వైసీపీ నాయకులు అంతా కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడితే.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నుండి కాంగ్రెస్ అనే పదం తొలగించాలని వేలూరు డిమాండ్ చేశారు. జగన్ ధైర్యం గురించి అందరికీ తెలుసు అని పట్టుమని పది నిమిషాలు



కూడా అసెంబ్లీలో ఉండలేకపోయారని కేవలం 11 సీట్లు ఇస్తే హోదా ఎలా ఇస్తారని తనతో ఉన్న ఎమ్మెల్యేలను ముందు గౌరవించి మాట్లాడాలని జగన్‌కు హితవు పలికారు తాను వెళ్లకపోతే మిగిలిన ఎమ్మెల్యేలను కూడా వెళ్ళనీయకుండా ఒంటెద్దు పోకడ పోవటం ప్రజా సమస్యల మీద ప్రభుత్వాన్ని నిలదీయాల్సి వస్తే ఆ సందర్భంలో వైసీపీ సభ్యులు లేకపోవడం ప్రజాస్వామ్యం పట్ల వైసీపీ నాయకులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో ఇట్టే ప్రజలకు అర్థం అవుతుందని వేలూరు తెలిపారు.

## సిపిఐ భూ పోరాటాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి

గోపవరం మేజర్ న్యూస్ గోపవరం మండలం పి పి కుంట వద్ద గల సంవత్సర కాలంగా ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని అదేవిధంగా బద్వేల్ మండలం సి కొత్తపల్లి గ్రామ పొలంలో పేదలు చిన్నపాటి రేకుల షెడ్లు తీసుకొని నివసిస్తున్న పేదలపై రెవెన్యూ అధికారులు కన్నెర్ర చేస్తూ గుడిసెలను రూములను కూల్చివేస్తామని చెప్పడం హేయమైన చర్యని దీన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి తెలిపారు మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో పి పి కుంట, సి కొత్తపల్లి




జరుగుతున్న భూ పోరాటాలను ఐదు రోజులుగా చేస్తున్న దీక్ష శిబిరాలను ఆమెసందర్శించారు ఈ దీక్షలు ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ..... గోపవరం మండలం పి పి కుంట వద్ద సంవత్సర కాలంగా ఇండ్లు లేనినిరుపేదలు సర్వేనెంబర్ 15 61 నందు దాదాపు 400 కుటుంబాల వారు జీవనం సాగిస్తున్నారని మౌలిక సౌకర్యాలైన కరెంటు నీళ్లు రోడ్లు లేకపోయిన చిమ్మ చీకట్లో పేదల బ్రతుకులు సాగిస్తూ ఉంటే అలాంటి వారిపై రెవెన్యూ పోలీస్ అధికారులు వాటిని కూల్చివేస్తామని హెచ్చరిక జారీ చేయడం సరికాదని వారి న్యాయబద్ధమైన సమస్యకు కాంగ్రెస్ పార్టీ అండదండగా ఉంటుందని ఆమె తెలిపారు అదే విధంగా సి కొత్తపల్లి గ్రామ పొలంలో 250 ఎకరాలు అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేసి కంచెలు వేసుకొని జామాయిల్ చెట్లు, జామ మామిడి చేసుకుని అనుభవిస్తూ ఉంటే కనీసం వాటిని స్వాధీనం చేసుకోకపోగా ఏ ఒక్కరి పైన ఒక కేసైనా కట్టినారా అని ఆ ప్రశ్నించారు పాలకులకు అధికారులకు చిత్తశుద్ధి ఉంటే కబ్జాదారుల భరతం పట్టి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని ఆమె కోరారు నిజమైనటువంటి ప్రజలకు అండగా దండగ ఉండేది కేవలం కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీ అని ఈ పేదల సమస్యలపై జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో పి.పి కుంట భూ పోరాట కన్వీనర్ పీ.వీ రమణ సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య మహిళా సమైక్య నాయకురాలు విజయమ్మ నాయకులు వెంకటయ్య ఓబులేసు గురయ్య ఓబులమ్మ లక్ష్మమ్మ సుబ్బరాయుడు శివ నరసింహ రామసుబ్బారెడ్డి నరసయ్య రవి తదితరులు పాల్గొన్నారు

# అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తుల స్వీకరణ

### మీ సేవ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు

పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల రెవెన్యూ డివిజన్ పరిధిలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఈజీగా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు అవకాశం దక్కిందని, ఈ పథకానికి సంబంధించి మీ సేవ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకునే విధానాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని, జిఓ నెంబర్ 30ని అనుసరించి ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం 2025 పేరిట భూముల క్రమబద్ధీకరణ చేపడతామని, ఈ సంవత్సరం డిసెంబరు 31 వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తామని రెవెన్యూ డివిజనల్ అధికారి, పులివెందుల వారు తెలియజేశారు. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే జారీ చేస్తామన్నారు. క్రమబద్ధీకరణకు మేరకు లబ్ధిదారులకు పట్టా. కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు జారీ చేస్తామని తెలియజేశారు. తమ పూర్తి వివరాలను నిర్దేశించిన ధృవీకరణ పత్రాలతో మీసేవ ద్వారా అప్ లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. 2019 అక్టోబరు 15ను ప్రమాణిక తేదీగా తీసుకుని ఆ తేదీ కంటే ముందు అక్రమణలలో ఉన్న భూములను నిబంధనలు అనుసరించి క్రమబద్ధీకరిస్తామన్నారు. క్రమబదీకరణకు అర్హతగా ఈ నింబంధనలు ఉండాలన్నారు. గరిష్ఠంగా గ్రామాల్లో నెలకు రూ.10,000, పట్టణాల్లో నెలకు రూ.12,000 ఆదాయం ఉన్నవారు. నెలకు రూ.300లోపు విద్యుత్తు ఛార్జీల చెల్లింపుదారులు. వ్యవసాయ భూమి 10 ఎకరములు మెట్ట లేదా 3 ఎకరములు మాగాణి లేదా రెండు కలిపి 10 ఎకరాల మించకుండా ఉన్నవారు. లబ్ధిదారులు, కుటుంబసభ్యులు ఐటీ చెల్లింపుదారై ఉండకూడదన్నారు. నాలుగు చక్రాలు వాహనం కలిగి ఉండకూడదు. టాక్సీ, ఆటో మరియు ట్రాక్టర్లకు మినహాయింపు ఉంటుందన్నారు. కుటుంబ సభ్యులు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులై ఉండకూడదు. కాంట్రాక్టు ఉద్యోగులు అయి ఉండకూడదన్నారు.

# మట్టి ఖర్చులు కాదు మంత్లీ సాలరీ పెంచండి

### అంగన్వాడీ అధ్యక్షకార్యదర్శులు కామ్రేడ్ లక్ష్మీదేవి,భాగ్యమ్మ

### మార్చి 10న మహాధర్నాను జయప్రదం చేయండి-సీఐటీయూ పిలుపు

జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:పెద్దముడియం మండలం రాష్ట్ర కమిటీ ఆదేశాలు మేరకు మంగళవారం నాడు సిఐటియు అంగన్వాడీ యూనియన్ అధ్యక్షకార్యదర్శులు కామ్రేడ్ లక్ష్మీదేవి, భాగ్యమ్మ, సీఐటీయూ గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ ఏసుదాసు ఆధ్వర్యంలో పెద్ద పసుపుల గ్రామంలోని భవనకార్మికుల కార్యాలయంలో కరపత్రాలు విడుదల చేస్తూ మార్చి 10న ఛలో విజయవాడలో భాగంగా జరిగే మహాధర్నాను జయప్రదం చేయవలసినదిగా అంగన్వాడీవర్కర్స్, హెల్పర్స్‌ను ఉద్దేశించి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ఏసుదాసు మాట్లాడుతూ ప్రభుత్వానికి సంబందించిన విధానపరమైన పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో అంగన్వాడీలు అనునిత్యం కీలకంగా పని చేస్తూ ఉన్నారు.ప్రభుత్వం కష్టించి పనిచేసే కార్మికునికి కనీసం వేతనం 26000రూపాయలు అమలు చేయకుండా,బ్రతికి ఉన్నప్పుడు సర్వీసులో అంగన్వాడీలకు నెల నెల మంత్లీ శాలరీ పెంచకుండా, గ్రాట్యుటిని అమలు చేయకుండా,చనిపోయాక మట్టి ఖర్చులు ఇచ్చి సరిపెట్టుకుంటే సరిపోతుందా అని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు కాబోతున్న ఇంతవరకు ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మట్టికర్చులు అని ఏవో కొన్ని తాయిలాలు ఇచ్చి అదిగో చేస్తాము ఇదిగో చేస్తాము అంటూ కాలయాపన చేస్తూ ఆవు పులి కథ చెబుతోంది అంటూ ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వ విధానం అంగన్వాడీలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వినియోగించుకున్నదా అనే సందేహం కలుగుతున్నది అన్నారు. ఎన్నికలు సమయంలో ఇచ్చిన హామీలతో అధికారం చేపట్టిన



కూటమి ప్రభుత్వం తక్షణమే వాటిని అమలు చేసి రాష్ట్రంలో నెలకొన్న అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ సీఐటీయూ అనుబంధం ద్వారా మేము డిమాండ్ చేస్తున్నాము అన్నారు.పెండింగ్లో ఉన్నటువంటి టి.ఎ, డి.ఎలు అమలు చేయాలని, హెల్పర్ లకు ప్రమోషన్ ఇవ్వాలని,అంగన్వాడి సెంటర్ల వద్ద కే రేషన్ సప్లై చేయాలని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు ప్రకారం సమాన పనికి సమానవేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కార్యకర్తల డిమాండ్స్ నెరవేర్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అంగన్వాడీ కమిటీ సభ్యులు ఎమ్.వి హరిప్రియ,హస్సిన, శ్రీదేవి, హైమవతి, ఎమ్.లక్ష్మీదేవి, జమాల్ బి,మేరీ పాల్గొన్నారు.

# ఏనుగుల తొక్కిసలాటలో భక్తుల మృతి పై దాసరి రవిశంకర్ దిగ్భ్రాంతి



వేంపల్లి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా గుండాల కోన అటవీ ప్రాంతంలో ఏనుగుల తొక్కిస లాటలో ముగ్గురు భక్తులు మృతి చెందిన సంఘటన బాధాకరమని జనసేన పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో తెలిపా రు.మృ తులకు రూ 10 లక్షలు, క్షతగాత్రులకు రూ 5 లక్షల చొప్పున సాయానికి అటవీశాఖ అధికారులు, అన్నమయ్య జిల్లా అధికార యంత్రాంగం నుంచి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అటవీ ప్రాంతంలో ఉన్న ఆలయాలను దర్శించుకొనే భక్తులకు తగిన భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారని తెలిపారు.మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించి భరోసా ఇవ్వాలని ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ దిశ నిర్దేశం చేరారని దాసరి రవిశంకర్ తెలిపారు.

# తరలించకండి డిఎఫ్ఎస్ నిబంధనలు అమలు చేయండి - సీఐటీయు

జమ్మలమడుగు మేజర్ న్యూస్:డిఎఫ్ఎస్ నిబంధనలు ప్రకారం ఏపీజీబీ ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలని చేస్తూ జమ్మలమడుగు సీఐటీయూ అంగన్వాడీ కార్యదర్శి కామ్రేడ్ భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.మంగళవారం నాడు స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో గోడపత్రాలు ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి కామ్రేడ్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ ప్రాంతం నుంచి అనేక కార్యాలయాలను,సంస్థలను అమరావతికి తరలిస్తున్నారు. కర్నూలులో హైకోర్టుకు బదులు బెంచ్ ఏర్పాటు చేస్తామన్నారు. కడపలో ఏర్పాటు చేయాలని నిర్ణయించిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను అమరావతికి తరలిస్తామని చెప్పారు.ఇప్పటికే చిన్నాచితక ఆఫీసులను అమరావతి కే తరలించారు.ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను కర్నూల్ లో ప్రతిపాదించారు కానీ తర్వాత కాలంలో అమరావతికి పోయింది. ఎయిమ్స్ వస్తుందని ఆశించారు కానీ అది అమరావతిలోనే నెలకొల్పారు.నేషనల్ లా యూనివర్సిటీ ని కర్నూల్‌లో అనుకుని మళ్ళీ అమరావతికి మార్చారు. ఇలా రాయలసీమకు రావాల్సిన అనేక సంస్థలు అమరావతి కే పయనించాయి. అదే సందర్భంలో రాష్ట్రంలోని గ్రామీణ బ్యాంకులన్నింటిని విలీనం చేసి రాయలసీమ గ్రామీణ బ్యాంకుకు కడపలో ఉన్న కేంద్ర కార్యాలయాన్ని అమరావతికి తరలించాలని ప్రభుత్వం యోచిస్తోంది.ఇలా అన్ని కార్యాలయాలను సంస్థలను తరలించుకుంటూ పోతే రాయలసీమ



మరింత వెనుకబాటు తనానికి లోనవుతుంది.అధిక లాభాలు,50వేల కోట్ల బిజినెస్‌తో దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధానకార్యాలయాన్ని కేంద్ర ఆర్థిక శాఖా నిబంధనల ప్రకారం కడపలోనే కొనసాగించే అవకాశాలు ఉన్నా కూడా తరలించాలని కూటమి ప్రభుత్వం యోచిస్తోందని అన్నారు.గత సాంప్రదాయాల ప్రకారం చూసినా, కేంద్ర ఆర్థిక శాఖ ఇచ్చిన మార్గదర్శకాలు చూసినా గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కడపలో కొనసాగించడమే న్యాయమని తెలుస్తుందని, అటువంటి ప్రధాన కార్యాలయాన్ని రాయలసీమ నుండి అమరావతికి తరలించాలన్న రాష్ట్ర ప్రభుత్వపు ఆలోచన విరమించుకోకపోతే ఉద్యమాలు ఉదృతం చేయాల్సి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ గౌరవఅధ్యక్షులు ఏసుదాసు,జమ్మలమడుగు అంగన్వాడీ కమిటీ సభ్యులు,సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ చేతిరాత నిపుణుడుకి సన్మానం

### విద్యార్థులకు అవార్డులు అందజేత



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఉత్తమ చేతిరాత నిపుణుడి గా మల్లేశ్వరరెడ్డి కి ఘన సన్మానం:- మంగళవారం, ఫ్రిబ్రవరి-24 తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కూకట్ పల్లి భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్టు భవన్లో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాలకు సంబందించిన చేతిరాతలో ప్రతిభ కనబరచిన కడప, ప్రకాశం జిల్లాల పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు అవార్డులను అందజేసి,మల్లేశ్వర రెడ్డిని ఉత్తమ చేతిరాత నిపుణుడిగా ఎన్నుకొని మెమెంటో అందజేసి శాలువాతోసత్కరించారు.ఈ కార్యక్రమం లో భాగంగా తెలంగాణ రాష్ట్ర చేతిరాత అసోసియేషన్ అధ్యక్షులు యం.డి. మీరాజ్ అహమ్మద్, పౌండర్ సంజయ్, కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రారావ్ లు మరియు విద్యా వేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డితో గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్



పులివెందుల, మేజర్‌న్యూస్ : వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండు రోజులు పులివెందుల పర్యటనలో భాగంగా భాకరాపురం లోని జగన్ క్యాంప్ కార్యాలయంలో గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి మర్యాదపూర్వం కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుదీకర్ ను చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ సంస్థలు అడిగి తెలుసుకున్నారు అనంతరం పలు సమస్యలను వారికి వివరించగా అధైర్య పడవద్దు ప్రతి ఒక్క సమస్య పరిష్కారం ఇచ్చే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వంటకాలువ ను శుభ్రం చేయించిన సర్పంచ్



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల చెరువుకట్ట నుండి పంట కాలువ సరిగా లేక రైతులు ఇబ్బంది పడుతూ పంటలకు నీరు సరిగా అందడం లేదని ప్రజలు పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ సుధాకర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సొంత నిధులు వెచ్చించి జెసిబి తో కాలువను శుభ్రం చేపించడం జరిగింది. ఆయనతోపాటు ఆయకట్టు చైర్మన్ తోట వెంకటయ్య, యాసం సుబ్బారాయుడు, పిన్నం గురుస్వామి, పిన్నం శ్రీను తదితరులు ఉన్నారు.

# మల్లెంకొండకు వచ్చు భక్తులకు పోలీసు వారి సూచనలు



గోపవరం, మేజర్‌న్యూస్ : లంకమల్లకు వచ్చు దారి ఇరుగ్గా ఉన్నందున మోటార్ సైకిల్ లో వచ్చుటకంటే ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయడం శ్రేయస్కరం.ర్టీసీ అధికారులు బద్వేల్ ఆర్టీసీ బస్టాండ్ మరియు నంది పల్లె నుండి భక్తుల సౌకర్యం 22 బస్సులు లంకమల్లకు ఏర్పాటుచేసినారు వాహన దారులు మంచి కండిషన్‌లో ఉండే వాహనాలను తీసుకుని రావలెను. ఎక్కడైనా వాహనాలు ఆగిన యెడల ట్రాఫిక్ సమస్యలు తలెత్తును.భక్తులు మీ విలువైన వస్తువులు సామాగ్రిని జాగ్రత్తగా ఉంచుకొనవలెను. మల్లెంకొండ మరియు లంకమల శైవక్షేత్రాల్లో ద్విచక్ర వాహనాలు, కార్లు, ట్రాక్టర్ లు మరియు ఆటోల వంటి వాటికి వేరే వేరుగా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడమైనది. వారికి కేటాయించిన స్థలాలో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయవలెను.ట్రాఫిక్ నియంత్రణకు పోలీసుల సూచనలు పాటించాలి.భక్తులు క్రమ పద్ధతిలో వెళ్లి దేవుణ్ణి దర్శనం చేసుకొనవలెను. తప్పిపోయిన వారికి లేదా అత్యవసర సహాయం కోసం పోలీస్ కంట్రోల్ రూమ్ ను సంప్రదించవలెను. ?ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు గాని,చట్టవ్యతిరేక కార్యకలాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడును. ?శైవక్షేత్రాలకు వచ్చు భక్తులు మోటార్ సైకిల్,ఆటో ,తదితర వాహనాల్లో వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించి ప్రమాదాలు జరుగకుండా అప్రమత్తంగా వుండాలి.భక్తులు ఈ సూచనలు పాటించి మహాశివరాత్రి వేడుకలను భక్తి భావంతో శాంతియుతంగా జరుపుకోవాలని బద్వేల్ రూరల్ సీఐ నాగభూషణ్ తెలియచేసారు. ఈ కార్యక్రమం లో బద్వేల్ రురల్ ఎస్సై శ్రీకాంత్ మరియు అట్లూరి ఎస్సై రామకృష్ణ పాల్గొన్నారు

# ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజాకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

### ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు రవిశంకర్ రెడ్డి..



కడప, మేజర్‌న్యూస్ : గుంటూరు స్థానిక కలెక్టరేట్ లో ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ, సమస్యల పరిష్కారం కావాలంటే సమస్యల పట్ల అవగాహన ఉండి ప్రభుత్వంతో మాట్లాడి సమస్యల పరిష్కరించగలిగే సమర్థుడు అవసరమని అది ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న ఆలుపాట రాజా గారితో సాధ్యమవుతుందని ఎటువంటి పరలోభాలకు పోకుండా తనకున్న విద్యాసంస్థల ద్వారా వేలమందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించడం తో పాటు రాజకీయంగా ఎంతో అనుభవం ఉన్న ఆలపాటి రాజా కి ఈనెల 27 తేదీ జరుగుతున్న పట్టభద్రుల ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యువతకు పిలుపునిచ్చారు.

# పేదలకు ప్రభుత్వ భూములు అందించాలి

### ఇంచార్జి తహశీల్దార్ గంగయ్యకు వినతి




రాజుపాళెం,మేజర్ న్యూస్: : నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు అందించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయాలని రాజుపాళెం ఇంచార్జి తాహశీల్దార్ గంగయ్యకు మంగళవారం రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ వినతి పత్రం అందజేశారు పర్లపాడు గ్రామంలో నిరుపయోగంగా అన్యాక్రాంతంగా ఉన్న ప్రభుత్వ మిగులు భూములను గుర్తించి భూమిలేని నిరుపేదలు సాగు కోసం మంజూరు చేయాలన్నారు అందుకోసం రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు విచారణలో తేలిన భూముల వివరాలనుపై అధికారులకు నివేదించాలన్నారు ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు బయన్న తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి హెూంగార్డ్స్ సమస్యలను పరిష్కరించండి

### ఏఐబిఎస్ఎస్ కడప జిల్లా అధ్యక్షులు రమావత్ జగన్ రాథోడ్..

కడప మేజర్‌న్యూస్ : సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం వేతనాలు ఇవ్వండి బడ్జెట్ నిధులను కేటాయించి పోలీసుల ఉద్యోగాలకు అన్ని రకాల సేవలను కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ (ఏఐబిఎస్-ఎస్) కడప జిల్లా అధ్యక్షుడు రమావత్ జగన్ రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల శాఖలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ముఖ్యంగా వేతనాలు పెంచాలని, గతంలోనే సుప్రీంకోర్టు వేతనం విషయంలో మార్గదర్శకాలను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో హెూంగార్డ్స్ వారి శ్రమను గుర్తుకు చేసుకొని సరైన వేతనాలు ఇవ్వడం జరుగుతుందిని అలాగే మన టిడిపి కూడా ఎన్నికల ముందు హెూంగార్డ్స్ వేతనాలు పెంచుతామన్నారని వాగ్దానం చేయడం జరిగిందన్నారు. అదే అంశం ను రాష్ట్ర ప్రభుత్వానికి విన్నపం చేస్తున్నామన్నారు. ఎందుకంటే అనేక సంవత్సరాలు నుండి పనులు చేస్తున్న హెూంగార్డ్స్‌కు ఎలాంటి ఉద్యోగ భద్రత లేదు ఎలాంటి ఆర్థిక భద్రత లేదు పని గంటలలో కూడా ప్రభుత్వం వీరి పట్ల సరైన సమయం విధులను కేటాయించక పోవడంతో ఒక వైపు శరీరక శ్రమ వల్ల మానసిక వత్తిడితో అనేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు వీరికి ఎలాంటి మెడికల్ సౌకర్యాలు కూడా ప్రభుత్వం కల్పించలేదన్నారు. ఇలా అన్ని సమస్యలను అధిగమించి విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్స్ ను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆ దిశగా బడ్జెట్ లో నిధులను కేటాయించి రాష్ట్రంలో పనిచేస్తున్న హెూంగార్డ్స్‌ను వారి కుటుం బాలకు అన్ని విధాల సహాయం చేయాలని విన్నపం చేస్తున్నామన్నారు..




# సి.పి.బ్రౌన్ గ్రంథాలయ ఉనికిని నలుమూలలా వ్యాప్తి చేస్తాం

### ఉపకులపతి, యోగి వేమన విశ్వవిద్యాలయం ఆచార్య ఫణితి ప్రకాష్ బాబు

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రాన్ని పాఠకులకు, సాహితీవేత్తలకు మరింత చేరువ చేసేలా కృషిచేసి సంస్థ ఉనికిని నలుమూలలా వ్యాప్తి చేస్తామని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఫణితి ప్రకాశ్ బాబు అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా మంగళవారం ఉపకులపతి ఆచార్య ఫణితి ప్రకాశ్ బాబు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి, పరిశోధన కేంద్రం సిబ్బంది కలసి ఉపకులపతిని శాలువ, పూలమాలతో సత్కరించారు. ఆ తర్వాత సంచాలకులు ఆచార్య జి.పార్వతి పనిచేస్తున్న సిబ్బంది ఎవరెవరు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో ఉపకులపతికి వివరించారు. అనంతరం ఆచార్య ఫణితి ప్రకాశ్ బాబు మాట్లాడుతూ బ్రౌన్ గ్రంథాలయం, పరిశోధన కేంద్రాన్ని సందర్శించడం ఆనందదాయకమన్నారు. సి.పి.బ్రౌన్ చేసిన సాహిత్యకృషిని కొనియాడారు. పనిచేస్తున్న సిబ్బంది కృషిని అభినందించారు. పరిశోధన కేంద్రంలో తాళపత్ర గ్రంథాలను, రాతప్రతులను, పిహెచ్.డి. సిద్ధాంతగ్రంథాలను భద్రపరచి పరిశోధకులకు అందుబాటులో ఉంచడం హర్షణీయమన్నారు. భవిష్యత్తులో ఈ గ్రంథాలయ




అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సహృదయ దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించి, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా. భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, డా. చింతకుంట శివారెడ్డి, గ్రంథాలయ సహాయకులు జి.హరిభూషణ రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్. వెంకటరమణ, ఎం.మౌనిక, సిబ్బంది సి.నీలకంఠేశ్వర్, హరికృష్ణ, శ్రీనివాసులు, అరుణ, సుమతి పాల్గొన్నారు.

# టీజేఎఫ్ తరపున ఆర్టీసీ ప్రయాణకులకు ఫ్రిడ్జ్ వితరణ

### టీజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పు శ్రీకాంత్..

కడప మేజర్ న్యూస్ : రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లా ఆశీస్సులతో కడుప నగరం కొత్త ఆర్టీసీ బస్టాండ్లో పొలతల, నిత్య పూజ కోనకు వెళ్లే భక్తులకు మంచి కూల్ వాటర్ ఫ్రిడ్జ్ ను జిల్లా అధ్యక్షులు ఉప్పు శ్రీకాంత్, మిత్ర బృందం అందజేశారు. మంగళవారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కొత్త ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు మంచి నీటి సౌకర్యం కొరకు కూల్ వాటర్ ఫ్రిడ్జ్ ను అందించే భాగ్యం మాకు కలగడం చాలా సంతోషదాయకమన్నారు. ఈ అవకాశాన్ని రానున్న ఎండాకాలం కావడంతో ఆర్టీసీ ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు ఆదినారాయణ, జనసేన రంజిత్, చిన్న, ఆర్టిసి శీను, కమలాపురం జనసేన నాయకుడు సిద్దు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలి : ఏఓ

కమలాపురం, మేజర్‌న్యూస్: పంట వేసిన ప్రతి రైతు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి సరస్వతి తెలిపారు మంగళవారం మండల పరిధిలోని పొడదుర్తి మరియు లేతపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో వరి పంటను పరిశీలించరు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంటపై సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు మరియు సస్యరక్షణ పద్ధతులను రైతులకు వివరించామన్నారు . ప్రతి రైతు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సిబ్బంది ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. కేంద్ర మరియు రాష్ట్ర వివిధ పథకాలు, రాయితీలు పొందాలంటే ఈ 14 అంకెల విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. రబీ ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈకేవైసీ మార్చి 3 వ తేదీ లోగ చేసుకోవాలని తెలియజేశారు. తరువాత ఈ పంట నమోదు వివరాలను సోషల్ ఆడిట్ కొరకు ప్రతి రైతు సేవ కేంద్రాలలో ఉంచబడుతుందని, ప్రతి రైతు వారి పంట నమోదు వివరాలను సరిచూసుకోవాలనారు . మార్చి 5 నుండి 10వ తేదీ లోపల రైతు ఈ పంట నమోదు సవరణ కొరకు అర్జీలు ఇవ్వవచ్చని తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు వికాస్ కుమార్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
బుధవారం
26 ఫిబ్రవరి 2025

# కొత్త వక్ఫ్ చట్టాన్ని ప్రతిఘటిస్తాం

### పిసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్



**రాయచోటి రూరల్ మేజర్ న్యూస్ :** పార్లమెంటులో మతరక్కసి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు పూర్తిగా మద్దతు తెలిపిన తెలుగుదేశం పార్టీ అధినేత ఎన్ చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మైనార్టీలకు తీవ్ర ద్రోహం చేశారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ చెప్పారు. రాయచోటి పట్టణంలోని పాత కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కొత్త చట్టం అమలును ప్రజలు తీవ్రంగా ప్రతిఘటించాలని, రాజ్యాంగ విరుద్ధమైన కొత్త వక్ఫ్ చట్టం అమలును ఎన్డీఏ ప్రభుత్వం ఎక్కడా అమలు చేయలేదని అన్నారు. బిజెపికి దమ్ముంటే ఈ చట్టాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని, కేవలం ముస్లిం మైనార్టీలు, వారికి సంబంధించిన ఉనికిని, మనుగడను దెబ్బతీసే విధంగా దుష్ట పరిపాలన సాగిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ఈ చట్టం ద్వారా ఏమీ సాధించలేదని ఆయన తెలిపారు. మతవిద్వేష పాలకుడుగా దేశాన్ని సర్వనాశనం చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ లక్షల కోట్ల రూపాయల విలువైన వక్ఫ్ ఆస్తులను కాజేసే కుట్ర తో ఈ కొత్త చట్టం తీసుకువచ్చారని ఆరోపించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అజెండాను మాత్రమే అమలు చేస్తూ రాజ్యాంగ విరుద్ధమైన పరిపాలన చేస్తున్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి నూకలు చెల్లినట్లు హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త వక్ఫ్ చట్టాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని ఘాటుగా హెచ్చరించారు. కొత్త వక్ఫ్ చట్టంలోని అన్ని అధికారాలు జిల్లా కలెక్టర్లకు, కేంద్ర ప్రభుత్వానికి దఖలు పరుస్తూ చేసిన సవరణలు రాజ్యాంగ విరుద్ధమన్నారు. కొత్త చట్టానికి సంబంధించి జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేసినప్పటికీ ఫలితం లేదన్నారు. జేపీసీలో కాంగ్రెస్ పార్టీతో పాటుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీలు తమ అసమ్మతిని తెలియజేస్తూ లిఖితపూర్వకంగా కమిటీకి నివేదించారన్నారు. అయినప్పటికీ వాటిని ఏకపక్షంగా తీసివేసి కొత్త చట్టాన్ని పార్లమెంటులో మూజువాణి ఓటుతో ఆమోదించడం గర్హనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీ ఓట్లను తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు గంపగుత్తగా తీసుకొని, వారి ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించారని తెలిపారు. భవిష్యత్తులో రెండు పార్టీలకు ముస్లిం మైనార్టీలు చుక్కలు చూపిస్తారని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రత్యక్షంగా, పరోక్షంగా బిజెపి పార్టీకి సహకరిస్తున్న వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి చరిత్ర హీనులుగా మిగిలిపోయారని ధ్వజమెత్తారు. తమ రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం, వ్యక్తిగత లాభం కోసం అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న బిజెపితో అంటకాగుతున్న ఈ పార్టీలకు భవిష్యత్తు లేదన్నారు. ముస్లిం మైనార్టీల ఆగర్భ శత్రువు భారతీయ జనతా పార్టీ, ఆర్ఎస్ఎస్ లతో కలిసి ముస్లిం మైనార్టీలకు తీవ్ర ద్రోహం చేశారని విమర్శించారు. దేశంలో విస్తారంగా ఉన్న, విలువైన వక్ఫ్ ఆస్తులనును దోపిడీ చేసేందుకు బిజెపి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను సెక్యులర్ వాదులు, ప్రజలు, బావ సారూప్యం కలిగిన రాజకీయ పార్టీలందరూ ఏకతాటిపైకి వచ్చి ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ సెక్రెటరీ తాజుద్దీన్, మాజీ మండల అధ్యక్షుడు ఆఫీజు జిల్లా, మైనార్టీ కాంగ్రెస్ నాయకుడు రెడ్డి భాషతదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు వరాలిచ్చే ఆదిదేవుడు పరమశివుడు

### – కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.రెడ్డి సాహెబ్



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** మహాశివరాత్రి పర్వదినం వేళ ప్రజలందరికీ పరమశివుని కృప,కటాక్షాలు వుండాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఆకాంక్షించారు. మంగళ వారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలుతెలియజేశారు.నిరాడంబరుడు,భోళాశంకరుడు, గరళకంరుడుఅనిశివుడికిఅనేకపేర్లుఏపేరుతో పిలిచిన పలికి వరాల ఇచ్చే దేవుడు అన్నారు.ప్రజలంతాసంతోషంగా,భక్తిశ్రద్ధలతోశివరాత్రిని జరుపు కోవాలని,భక్తులందరికీఆఈశ్వరకటాక్షంకలగాలనికోరుకుంటున్నాని తెలిపారు

## నేడు ఊటుకూరులో కామాక్షి దేవి సమేత నాగలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**రాజంపేట రూరల్, మేజర్న్యూస్ :** రాజంపేట మండలం ఊటు కూరు గ్రామంలోని శివాలయంలో నేడు అనగా బుధవారం శ్రీ శ్రీ శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ నాగ లింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. మహాశివరాత్రి పురస్కరించుకొని కామాక్షి దేవి సమేత నాగలింగేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు శాస్త్రవత్తంగా కళ్యాణాన్ని నిర్వహించనున్నారు. ఈ కళ్యాణం ఉదయం 10 గంటల నుంచి 12:00 వరకు జరగనుంది. కళ్యాణాన్ని పురస్కరించుకొని ఆలయంలో ఉదయం నుంచి పంచామృతాభిషేకాలు , అర్చనలు, అన్నదానాలు, తీర్థప్రసాద వినియోగాలు, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం గ్రామోత్సవం ఘనంగా గ్రామ ప్రజలు పాల్గొనాలని కోరారు. కావున భక్తులు ప్రతి ఒక్కరూ హాజరై కళ్యాణాన్ని కనులారా వీక్షించాలని ఆలయ అర్చకులు పణి భూషణ్, గ్రామ ప్రజలు కోరారు.

